# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనశ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 183 , ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -29 - అక్టోబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## జయహెూ భారత్..
## అమెరికాకు ఆయుధాల ఎగుమతి



ఢిల్లీ :: ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా ఆయుధాలు దిగుమతి చేసుకొనే స్థాయి నుంచి ఇప్పుడు ఏకంగా అగ్రదేశమైన అమెరికా కు సైతం ఆయుధాలు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగింది భారత్ . ఒక్క 2023-24లోనే మన డిఫెన్స్ ఎక్స్‌పోర్ట్స్ విలువ ఏకంగా రూ.21,083 కోట్లకు చేరుకుంది. ఇక దాదాపు 100 దేశాలకు మన దేశం నుంచి మిగతా 2లో..

## వరుస బాంబు బెదిరింపులతో అప్రమత్తం..
## అన్ని విమానాశ్రయాల్లో భద్రత పెంపు



న్యూఢిల్లీ : దేశంలో ఇటీవలే వరుస బాంబు బెదిరింపు ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా విమానాలకు ఇలాంటి బెదిరింపులు కలకలం రేపు తున్నాయి. రెండు వారాల వ్యవధి లోనే ఏకంగా 400కుపైగా విమానాలకు ఇలాంటి బెదిరింపులు వచ్చాయి. ఈ నేపథ్యంలో జాతీయ దర్యాప్తు సంస్థ అప్రమత్తమైంది.

## హైకోర్టు అదనపు న్యాయమూర్తుల ప్రమాణస్వీకారం



అమరావతి : ఏపీ హైకోర్టు అదనపు న్యాయ మూర్తుల ప్రమాణ స్వీకారం (సోమవారం) జరి గింది. అదనపు న్యాయ మూర్తులుగా మహేశ్వరరావు కుంచం, చంద్రధనశేఖర్, గుణ రంజ న్‌లు ప్రమాణం చేశారు. సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ వీరితో ప్రమాణం చేయించారు. ఇదిలా ఉంటే ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని మిగతా 2లో..

## ఈ పరిశ్రమ ఏర్పాటుతో రతన్ టాటా ఆత్మ సంతోషిస్తుంది: ప్రధాని మోదీ



- దేశ రక్షణ రంగంలో నేడు కీలక ఘట్టం
- ఇకపై దేశీయంగానే సైనిక రవాణా విమానాల తయారీ
- ఎయిర్ బస్ సహకారంతో పరిశ్రమ ఏర్పాటు చేసిన టాటా సన్స్

న్యూఢిల్లీ : గత కొన్ని సంవత్సరాలుగా భారత్ స్వావలంబన కోసం శ్రమిస్తోంది. ముఖ్యంగా, రక్షణ రంగంలో ఇతర దేశాలపై ఆధారపడడాన్ని మిగతా 2లో..

# ప్రణాళికాబద్ధమైన అభివృద్ధే లక్ష్యం..



హైదరాబాద్: గత ప్రభుత్వ తప్పిదాల కారణంగా ఖజానాలో నిధుల్లేక రాష్ట్ర సర్కారు దివాలా తీసింది. ఈ తరుణంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కొత్త ప్లాన్ రూపొందించింది. క్రమబద్ధమైన అభివృద్ధి, ఆదాయ వనరులను సమీకరించడమే లక్ష్యంగా చేసుకుని జిల్లాకేంద్రంగా మిగతా..2లో

- రాష్ట్ర వ్యాప్తంగా యూడీఏల ఏర్పాటు
- ప్రణాళికాబద్ధమైన అభివృద్ధే లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేశారు
- హెచ్ఎండీఏ తరహాలో ప్రతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(యూడీఏ)కి ప్రత్యేక మాస్టర్ ప్లాన్
- గ్రామ పంచాయతీలకు రావాల్సిన ఆదాయం తగ్గే అవకాశముం
- ఆదాయ వనరుల సమీకరణే లక్ష్యంగా హెచ్ఎండీఏ తరహాలో 21 అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (యూడీఏ)లను ఏర్పాటు
- రామగుండం కార్పొరేషన్ కేంద్రంగా రామగుండం యూడీఏను ఏర్పాటు

## వైఎస్‌ను చంద్రబాబే చంపారనడం దారుణం : మాజీ మంత్రి బాలినేని సంచలన వ్యాఖ్యలు



2లో

- వైఎస్ కుటుంబం లో ఆస్తుల వ్యవహారంపై ఆయన తీవ్ర స్థాయిలో స్పందించారు
- వైఎస్ ఆస్తులతో కూటమి ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేద
- వైఎస్ కుటుంబాన్ని చీల్చాల్సిన అవసరం చంద్రబాబు , పవన్ కల్యాణ్ కు లేదని స్పష్టం

# పథకాల కోసం ప్రజల ఎదురుచూపులు..
# ప్రభుత్వంపై పెరుగుతున్న ఒత్తిడి

### రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలవుతోంది



అమరావతి : గత వైసీపీ సర్కారు పేదల గృహ నిర్మాణానికి పెద్ద పీట వేస్తున్నట్లు నాడు ప్రకటించింది. సుమారు 26 లక్షల మంది పేదలకు సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు ఇచ్చింది. దాదాపు 5 లక్షల ఇళ్లు నిర్మించింది. అప్పట్లో పేదల పట్ల ఇంత దారుణంగా వ్యవహరిస్తారా? అంటూ టీడీపీతోపాటు విపక్షాలు విమర్శలు సంధించాయి. రూరల్‌లో మూడు సెంట్లు, అర్బన్‌లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని టీడీపీ ఎన్నికల్లో హామీనిచ్చింది. గృహ నిర్మాణానికి ఇచ్చే సాయాన్ని రూ.4.50 లక్షలకు పెంచుతామని వెల్లడించింది. మిగతా..2లో

ఇప్పటిదాకా పెద్దగా ఆర్థిక భారం పడని హామీలపైనే ప్రభుత్వం దృష్టి సారించింది.

- కీలకమైన పేదల గృహ నిర్మాణం, తల్లికి వందనం, మహాశక్తి పథకాల కోసం జనం ఎదురు చూస్తున్నారు.
- రాష్ట్ర ఆర్థిక స్థితులు ఇంకా గాడిలో పడలేదు.
- ఇవన్నీ ఇబ్బడిముబ్బడిగా నిధులుంటే తప్ప అమలు సాధ్యం కాదు.
- అయినా సీఎం చంద్రబాబు ఏమాత్రం సంకోచించడం లేదు. దశలవారీగా ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని భరోసా ఇస్తున్నారు.
- సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో కూటమి రథ సారధి ఆలోచిస్తున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## మిషన్ 'గగన్‌యాన్'పై ఇస్రో కీలక ప్రకటన



న్యూఢిల్లీ : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ సోమనాథ్ మిషన్ 'గగన్‌యాన్' పై కీలక ప్రకటన చేశారు. అంతరిక్షానికి మనిషిని పంపించే లక్ష్యంగా మొట్ట మొదటి మానవ సహిత మిషన్ 'గగన్ యాన్'కు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. ముందుగా అనుకున్నట్లు 2025లో కాకుండా.. ఈ మిషన్‌ను 2026లో చేపట్ట నున్నట్లు ప్రక టించారు.

## వచ్చే ఏడాది నుంచి జనాభా లెక్కలు షురూ..
## 2028లో నియోజకవర్గాల పునర్విభజన

న్యూఢిల్లీ : దేశంలో జనగణన జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియ 2025లో ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు సోమ వారం వెల్లడించాయి. ఇది 2026 వరకూ కొనసాగనున్నట్లు పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ అనంతరం లోక్‌సభ స్థానాల విభజన ప్రక్రియ ఉంటుందని తెలిపాయి. అది 2028కి ముగుస్తుందని వెల్లడించాయి.



## తమిళ హీరో విజయ్ కి కంగ్రాట్స్ చెప్పిన పవన్ కల్యాణ్



- గత ఫిబ్రవరిలో రాజకీయ పార్టీ ప్రకటించిన విజయ్
- నిన్న విక్రవండి సభతో రాజకీయ సమరశంఖం పూరించిన వైనం
- శత్రువు ఎవరు, మిత్రులు ఎవరో చెప్పిన దళపతి
- సోషల్ మీడియాలో స్పందించిన ఏపీ డిప్యూటీ సీఎం

తమిళ స్టార్ హీరో విజయ్ నిన్న రాజకీయ సమరశంఖం పూరించిన సంగతి తెలిసిందే. గత ఫిబ్రవరిలో తన రాజకీయ పార్టీ మిగతా 2లో..

## సీఎం రేవంత్ రెడ్డి వికృత రూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారు : హరీశ్‌రావు



2లో

- రాష్ట్రంలో 11 నెలల రేవంత్ రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు ప్రజా పీడనగా కనబడుతుంది
- రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోంది
- రెండు పంటలకు కాదు మూడు పంటలకు రైతుబంధు ఇస్తా అని రేవంత్ రెడ్డి

# పాలనలో పవన్ ముద్ర..
# సొంత నిధులతో బాధితులకు బాసట

2లో

- ప్రభుత్వానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం
- రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై తక్షణమే స్పందిస్తూ తనదైన శైలిలో ముందుకు
- కూటమి ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా పవన్ కళ్యాణ్ తన పార్టీ తరపున పూర్తి సహకారాన్ని అందిస్తున్నారు
- కిందిస్థాయి క్యాడర్ సైతం కలిసిమెలిసి కార్యక్రమాలు చేసేలా చర్యలు తీసుకుంటూ ముందుకు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ట్రెండ్ సృష్టించిన జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర పరిపాలనలో సైతం తనదైన ముద్రను వేసుకుంటున్నారు. ప్రభుత్వానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు రాష్ట్రంలో మిగతా..2లో

## మిషన్ 'గగన్‌యాన్'పై ఇస్రో కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

ఆల్ ఇండియా రేడియోలో సర్దార్ పటేల్ మెమోరియల్ లెక్చర్ సందర్భంగా సోమనాథ్ ఈ వివరాలను వెల్లడించారు. చంద్రయాన్-3, మిషన్ ఆదిత్య ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించిన ఇస్రో ఆదేబాటలో తొలిసారిగా మానవులను అంతరిక్షంలోకి పంపే గనన్‌యాన్ యాత్రను చేపట్టేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి మూడు రోజుల పాటు పంపి, సురక్షితంగా వారిని భూమిపైకి తేవడమే ఈ మిషన్ లక్ష్యం. వాస్తవానికి 2022లోనే ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. కరోనా వలన ఆలస్యమైంది. ఈ మిషన్ విజయవంతమైతే అమెరికా, చైనా, సోవియట్ యూనియన్ తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించనున్నది. మరోవైపు రానున్న సంవత్సరాల్లో భారత్ చేపట్టనున్న అంతరిక్ష యాత్రల వివరాలను కూడా సోమనాథ్ వెల్లడించారు. శాంపిల్ రిటర్న్ మిషన్ చంద్రయాన్-4.. 2028లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇక భారత్-అమెరికా సంయుక్తంగా చేపట్ట దలచిన నిసార్ మిషన్‌ను వచ్చే ఏడాది అంటే 2025 లోనే ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జగ్జాతో చంద్రయాన్-5 మిషన్ ప్రయోగం చేపట్టనున్నామని, ఇది మూన్-ల్యాండింగ్ మిషన్ అని వివరించారు. అయితే ఈ ప్రయోగాన్ని ఎప్పుడు చేపడతారన్న విషయాన్ని మాత్రం సోమనాథ్ వెల్ల డించలేదు.

## వచ్చే ఏడాది నుంచి జనాభా లెక్కలు షురూ..
## 2028లో నియోజకవర్గాల పునర్విభజన

మొదటి పేజి తరువాయి

18 నెలల పాటు ప్రక్రియ :

జనగణన పూర్తి కావడానికి దాదాపు 18 నెలల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. హోంశాఖ ఈ ప్రక్రియకు నేతృత్వం వహించనున్నది. 2026లో ప్రభుత్వం గణాంకాలను వెల్లడించే అవకాశం ఉందని సమాచారం. ప్రధానమంత్రి కార్యాలయం తుది అనుమతులు రాగానే జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాబోతున్నట్టు ప్రభుత్వ అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇప్పటికే జనాభాలో చైనాను భారత్ దాటిపోయి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారిందని గత ఏడాది ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొన్న విషయం తెలిసిందే.

చివరిసారిగా 2011లో..

చివరిసారిగా 2011లో జనగణన చేపట్టారు. ఆ తర్వాత 2021లో జరగాల్సి ఉన్నప్పటికీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత మహమ్మారి ప్రభావం తగ్గినప్పటికీ జనగణనపై కేంద్రం దృష్టి సారించలేదు. దీంతో ప్రభుత్వంపై అనేక విమర్శలు వచ్చాయి. జనగణన జరగకపోవడం వల్ల ఆర్థిక డాటా, ద్రవ్యోల్బణం, ఉద్యోగాలకు సంబంధించిన సమాచార నాణ్యతపై ప్రభావం పడుతున్నదని పలువురు ఆర్థికవేత్తలు కూడా పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ లెక్కలన్నీ 2011 జనాభా లెక్కల ఆధారంగా చేస్తూ రావడం వల్ల దేశంలో అసలైన పరిస్థితులు ప్రతిబింబించడం లేదని అభిప్రాయపడ్డారు. దీంతో ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వం కులగణన చేపట్టేందుకు సిద్ధమవుతోంది.

## హైకోర్టు అదనపు న్యాయమూర్తుల ప్రమాణస్వీకారం

మొదటి పేజి తరువాయి

కొలీజియం మే15వ తేదీన మహేశ్వరరావు, ధనశేఖర్, గుణ రంజన్‌లతో పాటు ఇడంకంటి కోటిరెడ్డి, గోడె రాజాబాబు, గేదెల తుహిన్ కుమార్ పేర్లను కూడా అదనపు న్యాయమూర్తుల పోస్టులకి సిఫారసు చేస్తూ కేంద్రానికి పంపింది. ఈ సిఫారసులపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్‌తో పాటు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయ్‌లతో కూడిన కొలీజియం చర్చించి వీరిలో ముగ్గురికి ఆమోద ముద్ర వేస్తూ ఈ నెల 15న తీర్మానం చేసింది. ఈ తీర్మానంపై తాజాగా రాష్ట్రపతి ఆమోదం లభించడంతో వీరి నియామకం అధికారికంగా జరిగింది. ఇక ఈ ముగ్గురి నియామకంతో ఆ సంఖ్య 29కి చేరింది. అయితే మరో 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని త్వరలో భర్తీ చేయాల్సి ఉంది.

## వరుస బాంబు బెదిరింపులతో అప్రమత్తం..
## అన్ని విమానాశ్రయాల్లో భద్రత పెంపు

మొదటి పేజి తరువాయి

దేశ వ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో భద్రతా చర్యలను ముమ్మరం చేసింది.

ఇలాంటి ఘటనలను పరిష్కరించడానికి ఎన్ఐఏ సైబర్ విభాగం బెదిరింపు కాల్స్‌పై సమగ్ర విశ్లేషణ ప్రారంభించింది. బెదిరింపు కాల్స్‌కు వెనుక ఉన్న ఉద్దేశాలను తెలుసుకునే పనిలో పడింది. ఇతర భద్రతా సంస్థలతో కలిసి బెదిరింపు కాల్స్‌పై విచారణ చేపడుతోంది. ప్రధాన విమానాశ్రయాల్లో బాంబ్ థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ బృందాన్ని మోహరించింది. బెదిరింపులు, అత్యవసర పరిస్థితుల్లో ప్రతిస్పందించేలా ఈ బృందం శిక్షణ ఇస్తుంది. అంతేకాదు విమానాశ్రయాల్లో భద్రతా మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తుంది. గత కొన్ని రోజులుగా ఇండిగో, ఎయిర్ ఇండియా సహా వందలాది విమానాలకు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. రోజులో కనీసం వంద విమానాలకు ఇలాంటి బెదిరింపు కాల్స్, మెయిల్స్ రావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ కారణంగా విమానాలు ఆలస్యం కావడానికి తోడు.. ప్రయాణికుల్లో తీవ్ర భయాలు నెలకొంటున్నాయి. అదే సమయంలో విమానయాన సంస్థలు భారీగా నష్టపోవాల్సిన పరిస్థితి.

బాంబు బెదిరింపులతో కోట్ల మేర నష్టం..!

'విమానంలో బాంబు పెట్టాం' అని దుండగులు, ఆకతాయిలు పంపిస్తున్న హెచ్చరికలతో విమానాశ్రయాల్లో హైరానా నెలకొంటున్నది. ఏ విమానానికి బాంబు బెదిరింపు వచ్చినా కచ్చితంగా బాంబు థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ(బీటీఏసీ) ప్రొటోకాల్, అంతర్జాతీయ మార్గదర్శకాల ప్రకారం తనిఖీల ప్రక్రియను చేపట్టాల్సిందే. దీంతో అనేక విమానాలు ఆలస్యమవుతున్నాయి. అప్పటికే ప్రయాణంలో ఉన్న విమానాలను ఉన్నపళంగా వేర్వేరు విమానాశ్రయాలకు దారి మళ్లించాల్సి వస్తున్నది. ఫలితంగా విమానయాన సంస్థలు నష్టపోతున్నాయి. గత తొమ్మిది రోజుల్లో వచ్చిన బాంబు బెదిరింపులకు విమానయాన సంస్థలు దాదాపుగా 600 కోట్లకుపైగా నష్టపోయి ఉంటాయని గతంలో ఓ విమానయాన సంస్థలో పని చేసిన ఓ అధికారి తెలిపారు. సాధారణంగా ఒక డొమెస్టిక్ విమాన సర్వీసుకు అంతరాయం కలిగితే సగటున రూ.1.5 కోట్లు నష్టం వస్తుందని, అంతర్జాతీయ విమానానికి ఇది దాదాపు రూ.3.5 కోట్ల వరకు ఉండొచ్చనే అంచనాలు ఉన్నాయి.ం

## జయహో భారత్..
## అమెరికాకు ఆయుధాల ఎగుమతి

మొదటి పేజి తరువాయి

ఆయుధాలు ఎగుమతి అవుతున్నాయి. అందులో ఫ్రాన్స్ , ఆర్మేనియా లతో అగ్రరాజ్యం అమెరికా టాప్‌లో ఉండడం విశేషం. అంటే ఈ మూడు దేశాల మన టాప్ 3 కస్టమర్లన్నమాట. ఇక ఈ దేశాలు అత్యధికంగా మన నుంచి బ్రహ్మోస్ , ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్స్ , పినాక మల్టీ లాంచ్ రాకెట్ సిస్టమ్స్ , 155 ఎంఎం ఆర్టిలరీ గన్స్‌ను మన దేశం నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. ముఖ్యంగా అమెరికా మన దేశం నుంచి స్నైపర్ రైఫిల్స్ , బుల్లెట్ ప్రూఫ్ జాకెట్స్ వార్ హెల్మెట్స్ , ఎలక్ట్రానిక్ ఐటమ్స్ , ఆర్మర్డ్ వెహికల్స్ , లైట్ వెయిట్ టోర్పిడోస్ , సిమ్యులేటర్స్ , డ్రోన్స్ , ఫాస్ట్ అటాక్ వెస్సెల్స్ దిగుమతి చేసుకుంటోంది. ఇదిలా ఉంటే గత 10 ఏళ్ల భారత్ ఆయుధాల ఎగుమతులు 30 రెట్లు పెరిగాయి. సులభమైన లైసెన్సింగ్ ప్రక్రియ, వినియోగించడానికి అనువుగా ఉండడంతో మన ఆయుధాలకు ప్రపంచ దేశాల్లో నానాటికీ డిమాండ్ పెరుగుతోంది. 2024-25 వార్షిక లెక్కల ఆధారంగా ఇప్పటికే 6 వేల కోట్లకు పైగా విలువ గల ఆయుధాలను భారత్ ఇతర దేశాలకు ఎగుమతి చేసింది. గతేడాది రూ.3 వేల కోట్లతో పోల్చితే రెట్టింపన్నమాట.

## వైఎస్‌ను చంద్రబాబే చంపారనడం దారుణం
## : మాజీ మంత్రి బాలినేని సంచలన వ్యాఖ్యలు



అమరావతి : హెలికాప్టర్ ప్రమాదం లో ప్రాణాలు కోల్పోయిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి ని చంద్రబాబే చంపారనడం దారుణమని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్ కుటుంబం లో ఆస్తుల వ్యవహారంపై ఆయన తీవ్ర స్థాయిలో స్పందించారు. ఆస్తుల్లో భాగంగా షేర్ల బదిలీ జరిగితే అంత రాద్ధాంతం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. ఆస్తు విషయంలో వైఎస్ జగన్ , భారతీలు, వైఎస్ విజయమ్మ , షర్మిల పై కోర్టుకు వెళ్లడం బాధగా ఉందని అన్నారు. ఆడపడుచు కన్నీళ్లు ఇంటికే అరిష్టమని బాలినేని కామెంట్ చేశారు. ఇప్పటికైనా అన్నా, చెల్లెలి మధ్య ఏకాభిప్రాయం వైఎస్ విజయమ్మ చొరవ తీసుకోవాలని, ఈ విషయంలో ఆవిడ తప్పా.. మరొకరు జోక్యం చేసుకోకూడదు బాలినేని శ్రీనివాస రావు సూచించారు. అయితే, హెలికాప్టర్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి ని చంద్రబాబే చంపారనడం దారుణమని ఆయన అన్నారు. వైస్ ఆస్తులతో కూటమి ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. వైఎస్ కుటుంబాన్ని చీల్చాల్సిన అవసరం చంద్రబాబు , పవన్ కల్యాణ్ కు లేదని స్పష్టం చేశారు. ఆ కుటుంబాన్ని వాళ్లే చీల్చుకుంటున్నారని ఫైర్ అయ్యారు. వైఎస్ కుటుంబ సమస్యను విజయమ్మే పరిష్కరిస్తారని తెలిపారు. వైఎస్ మరణం ఇంకా బురదజల్లడం మంచిది కాదని, విజయమ్మ సూచనల ప్రకారం.. జగన్ , షర్మిల నడుచుకోవాలి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.

## పథకాల కోసం ప్రజల ఎదురుచూపులు.. ప్రభుత్వంపై పెరుగుతున్న ఒత్తిడి

మొదటి పేజి తరువాయి




వీటి ఆచరణకు ఇంకా అడుగు పడలేదు. అంతకముందు టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లు సుమారు 3 లక్షలున్నాయి. వాటిల్లో పది శాతం కూడా లబ్ధిదారులకు అందలేదు. కొద్దిపాటి పనులు చేపడితే అవికూడా పూర్తవుతాయి. కూటమి సర్కారు ఏం చేస్తుంది.. ఎప్పుడు ఈ హామీని అమలు చేస్తుందనే దానిపైనే పేదలు గంపెడాశలు పెట్టుకున్నారు.

'మహాశక్తి' పథకంపైనే నిరీక్షణ

టీడీపీ ఇచ్చిన హామీల్లో మహిళల ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచడానికి మహాశక్తి పథకం కీలకమైంది. వైసీపీ సర్కారు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతోపాటు కాపు మహిళలకు సైతం ఏటా రూ.15 వేల నుంచి రూ.18,500 సాయం అందించింది. టీడీపీ మాత్రం మహాశక్తి పథకం కింద ప్రతినెలా 18-60 ఏళ్ల మధ్య వయసున్న పేద మహిళలకు ప్రతినెలా రూ.1500 అందిస్తామని హామీనిచ్చింది. ఈ పథకాన్ని అమలు చేయాలంటే దండిగా డబ్బులుండాలి. ఇదేగాక తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఇస్తామన్న హామీ కూడా చాలా కీలకం. మొన్నటి ఎన్నికల్లో వైసీపీ నుంచి టీడీపీ వైపు మహిళలను ఆకర్షించడానికి ఈ హామీలు కీలకంగా పనిచేశాయి. ఈ రెండు పథకాలు ఎప్పటి నుంచి అమలు చేస్తారనే దానిపై ఎదురు చూస్తున్నారు. నిధులు సర్దుబాటయ్యే దాకా ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణంలాంటి వాటిని కూటమి సర్కారు ముందుకు తెచ్చినట్లు రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

'నిరుద్యోగ భృతి' అమలయ్యేనా?

ఇవిగాక ఇంకా నిరుద్యోగ భృతి కూడా కీలకమైన హామీ. గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను ఇప్పుడిప్పుడే సరిచేస్తున్నామని సీఎం చంద్రబాబు చెబుతున్నారు. నిధుల సర్దుబాటును బట్టి ఒక్కో పథకాన్ని అమలు చేస్తామని స్పష్టం చేస్తున్నారు. గత ఎన్నికల్లో విజ్ఞత ప్రదర్శించిన ప్రజలు తప్పకుండా అర్థం చేసుకుంటారని ఆయన భావిస్తున్నారు. రాజధాని, పోలవరం నిర్మాణాలపై దృష్టి సారిస్తూనే మరోవైపు పీ-4 పద్ధతిలో పరిశ్రమల స్థాపనపై దృష్టి సారిస్తున్నారు. కొంతమేర ఉపాధి అవకాశాలు పెంచిన తర్వాత నుంచి నిరుద్యోగ భృతి ఇవ్వాలనుకుంటున్నట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

## ప్రణాళికాబద్ధమైన అభివృద్ధే లక్ష్యం..

మొదటి పేజి తరువాయి

మున్సిపాలిటీలు, గ్రామాలను కలుపుకుని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(యూడీఏ)లను ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు మున్సిపాలిటీలు, గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలు ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధే లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేశారు. అయితే యూడీఏలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను రూపొందించాల్సిన అవసరముందని ఆఫీసర్లు చెబుతున్నారు. యూడీఏ చేయాల్సిన విధులకు సంబంధించిన రూల్స్, గైడ్‌లైన్స్ ఎలా ఉండాలనే దానిపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

ప్రతి యూడీఏకు మాస్టర్ ప్లాన్

హెచ్ఎండీఏ తరహాలో ప్రతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(యూడీఏ)కి ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నారు. దాని అనుగుణంగానే టౌన్ షిప్‌లను ఏర్పాటు చేయనున్నారు. లేఅవుట్లు, రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం ప్రణాళిక ప్రకారం చేపట్టనున్నారు. ఆయా జిల్లా కేంద్రాలతో పాటు సమీపంలోని గ్రామాల్లో రోడ్ల నెట్‌వర్క్ అభివృద్ధి, తాగునీటి సరఫరా, ఉపాధి కల్పన, శాటిలైట్ టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా ఈ అథారిటీలను ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వం పేర్కొంది. డెవలప్‌మెంట్ చార్జీలను యూడీఏనే వసూలు చేయనుంది. దీంతో గ్రామ పంచాయతీలకు రావాల్సిన ఆదాయం తగ్గే అవకాశముందని పట్టణ ప్రణాళిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

రాష్ట్రంలో 21 యూడీఏల ఏర్పాటు

రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలు, సమీప గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ఆదాయ వనరుల సమీకరణే లక్ష్యంగా హెచ్ఎండీఏ తరహాలో 21 అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(యూడీఏ)లను ఏర్పాటు చేస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.దానకిశోర్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. వనపర్తి జిల్లా అభివృద్ధిలో భాగంగా వనపర్తి టౌన్, 5 మున్సిపాలిటీలు, 215 గ్రామాలను కలుపుకుని వనపర్తి యూడీఏను ఏర్పాటు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ మున్సిపాలిటీతో పాటు 152 గ్రామాలను కలిపి వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాకేంద్రంగా సూర్యాపేట మున్సిపాలిటీతో పాటు 5 మున్సిపాలిటీలు, 264 గ్రామాలను కలిపి



యూడీఏ, సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట మున్సిపాలిటీతో పాటు 4 మున్సిపాలిటీలు, 286 గ్రామాలతో కలిపి యూడీఏను ఏర్పాటు చేశారు. ఖమ్మం జిల్లాలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు 2 మున్సిపాలిటీలు, 279 గ్రామాలతో స్తంభాద్రి యూడీఏను ఏర్పాటు చేశారు. వికారాబాద్ జిల్లాలో వికారాబాద్ మున్సిపాలిటీతో పాటు 4 మున్సిపాలిటీలు, 492 గ్రామాలతో వికారాబాద్ యూడీఏ, కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు 3 మున్సిపాలిటీలు, 147 గ్రామాలతో శాతవాహన యూడీఏను ఏర్పాటు చేశారు. సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి మున్సిపాలిటీతో పాటు 5 మున్సిపాలిటీలు, 466 గ్రామాలతో సంగారెడ్డి యూడీఏ, నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు 3 మున్సిపాలిటీలు, 380 గ్రామాలతో నిజామాబాద్ యూడీఏ, నిర్మల్ జిల్లాలో నిర్మల్ మున్సిపాలిటీతో పాటు 3 మున్సిపాలిటీలు, 420 గ్రామాలతో నిర్మల్ యూడీఏ,మహబూబాబాద్ జిల్లాలో టౌన్‌తో పాటు 4 మున్సిపాలిటీలు, 159 గ్రామాలతో మహబుబాబాద్ యూడీఏను ఏర్పాటు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో టౌన్‌తో పాటు 4 మున్సిపాలిటీలు, 319 గ్రామాలతో నాగర్‌కర్నూల్ యూడీఏ, మంచిర్యాల జిల్లాలో 6 మున్సిపాలిటీలు, 350 గ్రామాలతో మంచిర్యాల్ యూడీఏ, మహబూబ్‌నగర్ జిల్లాలో టౌన్ మున్సిపాలిటీతో పాటు 153 గ్రామాలతో మహబుబ్‌నగర్ యూడీఏ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2 మున్సిపాలిటీలు, ఒక గ్రామంతో కొత్తగూడెం యూడీఏను ఏర్పాటు చేశారు. కామారెడ్డి యూడీఏలో 3 మున్సిపాలిటీలు, 460 గ్రామాలు ఉన్నాయి. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని 2 మున్సిపాలిటీలు, 199 గ్రామాలతో కాగజ్‌నగర్ యూడీఏ, 4 మున్సిపాలిటీలు, 194 గ్రామాలతో జోగులాంబ గద్వాల్ యూడీఏ, ఆదిలాబాద్ టౌన్‌తో పాటు ఒక మున్సిపాలిటీ, 107 గ్రామాలతో ఆదిలాబాద్ యూడీఏను ఏర్పాటు చేశారు. నారాయణపేట జిల్లాకేంద్రంగా నారాయణపేట యూడీఏ, రామగుండం కార్పొరేషన్ కేంద్రంగా రామగుండం యూడీఏను ఏర్పాటు చేశారు. రామగుండం కార్పొరేషన్‌తో చుట్టుపక్కల గ్రామాలైన 198 గ్రామాలు విలీనం చేయనున్నారు.

యూడీఏకు చైర్మెన్‌గా జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ సంబంధిత అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీల(యూడీఏ)కు చైర్మెన్‌గా వ్యవహరించనున్నారు. వైస్ చైర్మెన్‌గా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్), సభ్యులుగా ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి/ముఖ్యకార్యదర్శి/కార్యదర్శి/సంబంధిత శాఖ నామినీ, పురపాలక శాఖ డైరెక్టర్/ డైరెక్టర్ చేసిన నామినీ, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్(డీటీసీపీ)/ డీటీసీపీ నామినీ వ్యవహించనున్నారు.

## తమిళ హీరో విజయ్ కి కంగ్రాట్స్ చెప్పిన పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

తమిళగ వెట్రి కళగమ్ (టీవీకే)ను ప్రకటించిన విజయ్... నిన్న విల్లుపురం జిల్లా విక్రవండిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొని తన రాజకీయ పంథాను చాటారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడులో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని చెప్పారు. బీజేపీతో సిద్ధాంతపరంగా విభేదిస్తామని, డీఎంకేను రాజకీయ ప్రత్యర్థిగా భావిస్తామని తమ పార్టీ వైఖరిని స్పష్టం చేశారు. తమకు మద్దతు ఇచ్చే పార్టీలతో కలిసి నడుస్తామని చెబుతూ, పొత్తులకు తాము వ్యతిరేకం కాదన్న సంకేతాలను పంపించారు. ఈ నేపథ్యంలో, విజయ్ రాజకీయ ప్రస్థానంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. "సాధువులు, సిద్ధులకు నెలవైన తమిళనాడులో తన రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం చుట్టిన శ్రీ విజయ్ గారికి నా హృదయపూర్వక శుభాభినందనలు" అంటూ విషెస్ తెలియజేశారు. గతంలో పవన్ కల్యాణ్ సైతం ఇదే రీతిలో సినీ రంగం నుంచి వచ్చి పార్టీ పెట్టి, ప్రస్తుతం ఏపీ కూటమి ప్రభుత్వంలో కీలక వ్యక్తిగా ఎదిగారు. అయితే, తమిళనాడు రాజకీయాలు విలక్షణమైనవి. కమల్ హాసన్ స్థాపించిన ఎంఎన్ఎం పార్టీ ఎన్నోఏళ్లుగా తమిళ రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఎలాంటి ప్రభావం చూపలేకపోతోంది. కనీసం ఉనికిని కూడా చాటుకోలేకపోతోంది. ఈ నేపథ్యంలో, విజయ్ రాజకీయ ప్రస్థానం ఎలా సాగుతుందన్నది ఆసక్తి కలిగిస్తోంది.

## సీఎం రేవంత్ రెడ్డి వికృత రూపాన్ని
## చూసి ప్రజలు విస్తుపోతున్నారు : హరీశ్‌రావు




హైదరాబాద్ : రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రజాపాలన తొలగిపోయి.. కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయలైందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. రాష్ట్రంలో 11 నెలల రేవంత్ రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు ప్రజా పీడనగా కనబడుతుంది. ప్రజా పాలన తొలిగిపోయి కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయటలైంది. ఏ వర్గానికి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది. సీఎం వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోంది. ధర్నాలు చేస్తున్న వారిని చర్చలకు పిలవొచ్చు కదా..? ఎందుకు చర్చలు జరపడం లేదు. ఎందుకు తిరగబడుతున్నారు. నోటికొచ్చినట్టు మాట్లాడడం మాత్రమే ముఖ్యమంత్రికి తెలుసు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు. హామీలు అమలు చేయమంటే నోటికొచ్చినట్టు తిడుతున్నవ్. ఇది సీఎం వైఖరి అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. కొత్త హామీల మాట అటుంచండి.. కేసీఆర్ మానవీయ కోణంలో పేదలు, ప్రజల కోసం తెచ్చిన పథకాను సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించలేకపోతున్నారు. బతుకమ్మ చీరలు ఒకటి కాదు రెండు ఇస్తామన్నారు. కానీ అది కూడా ఇవ్వలేదు. ఎన్నికల మేనిఫెస్టోలో లేకపోయినప్పటికీ.. రైతుల కోసం రైతుబంధు అమలు చేసిండు కేసీఆర్. రెండు పంటలకు కాదు మూడు పంటలకు రైతుబంధు ఇస్తా అని రేవంత్ రెడ్డి అన్నారు. ఒక్క పంటకు కూడా రైతు బంధు లేదు. పదిహేను వేలు కాదు కదా..? ఉన్న పదివేలు కూడా రావడం లేదు. చివరకు పంటలు కొనే దిక్కు లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు జరగడం లేదు. రూ. 7521కు క్వింటాల్ పత్తి కొంటామని మద్దతు ధర ప్రకటించారు. కానీ రైతులు రూ. 5500కు పత్తి అమ్ముకుంటున్న పరిస్థితి. మద్దతు ధర రాకపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఉలుకుపలుకు లేదు. దిగాలుగా ఉన్న పత్తి రైతుకు.. అండగా నిలవడం లేదు. బోనస్ కాదు కదా.. మద్దతు ధర రావడం లేదు. వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మంలో రైతులు రోడ్డెక్కితే నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. కొబ్బరికాయలు కొడుతున్నారు.. కానీ ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదు. చివరకు వరి ధాన్యాన్ని రూ. 1900కు అమ్ముకుంటున్నారు. రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. మక్క రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. సోయాబీన్ రైతులను పట్టించుకోవడం లేదు. రైతులను రోడ్డు మీదకు తీసుకొచ్చిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని హరీశ్‌రావు తెలిపారు.

## ఈ పరిశ్రమ ఏర్పాటుతో రతన్ టాటా
## ఆత్మ సంతోషిస్తుంది: ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

గణనీయంగా తగ్గించాలన్న కృషితో, ఆయుధాలు, రక్షణ రంగ పరికరాలను దేశీయంగా తయారు చేయడంపై దృష్టి సారించింది. ఈ క్రమంలో దేశ రక్షణ రంగ ఉత్పాదన పరిశ్రమలో నేడు కీలక ఘట్టం చోటుచేసుకుంది. గుజరాత్ లోని వడోదరలో మిలిటరీ రవాణా విమానాల ఉత్పత్తి పరిశ్రమ ప్రారంభమైంది. స్పెయిన్ ప్రధానమంత్రి పెడ్రో శాంచెజ్ తో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ ఈ పరిశ్రమను ప్రారంభించారు. ఈ మిలిటరీ కార్గో విమానాల పరిశ్రమను ఎయిర్ బస్ సంస్థ సహకారంతో టాటా సన్స్ సంస్థ నెలకొల్పింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, రతన్ టాటా ఉంటే ఈ కార్యక్రమం చూసి ఎంతో సంతోషించేవారని, ఈ పరిశ్రమ ఏర్పాటుతో రతన్ టాటా ఆత్మ సంతోషిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ పరిశ్రమంతో మేకిన్ ఇండియా, మేక్ ఫర్ ద వరల్డ్ కార్యాచరణ మరింత దృఢతరం అవుతుందని పేర్కొన్నారు. ఇక్కడ తయారైన సైనిక రవాణా విమానాలను విదేశాలకు ఎగుమతి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో పౌర విమానాలను కూడా భారత్ లోనే తయారుచేస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. భారత్ లో రక్షణ రంగ తయారీ వ్యవస్థ సరికొత్త శిఖరాలకు చేరుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ భారత్-స్పెయిన్ సంబంధాలను బలోపేతం చేస్తుందని, భారత్-స్పెయిన్ భాగస్వామ్యం సరికొత్త దిశగా ముందుకు వెళుతోందని మోదీ అన్నారు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ, రెండేళ్లలో తొలి విమానాన్ని సైన్యానికి అందిస్తామని వెల్లడించారు.

## పాలనలో పవన్ ముద్ర..
## సొంత నిధులతో బాధితులకు బాసట

మొదటి పేజి తరువాయి

జరుగుతున్న పరిణామాలపై తక్షణమే స్పందిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. తనకు కేటాయించిన ఐదు శాఖలతో పాటు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తూ ఎప్పటికప్పుడు తగిన విధంగా సమయస్ఫూర్తితో నిర్ణయాలు తీసుకోవడంలో సఫలమయ్యారు. సీఎం చంద్రబాబు నాయుడుకు విషయాన్ని తెలియజేయడంలో ప్రభుత్వం పరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ముందుగానే అవగాహనతో ముందుకు సాగుతున్నారు.

### కూటమి ప్రభుత్వానికి పూర్తి సహకారం..

కూటమి ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా పవన్ కళ్యాణ్ తన పార్టీ తరపున పూర్తి సహకారాన్ని అందిస్తున్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో తన మార్క్ సైతం ఉండేలా సలహాలు, సూచనలు అందిస్తున్నారు. ప్రభుత్వం సైతం పవన్ కళ్యాణ్ సలహాలను, సూచనలను తూ.చ తప్పకుండా అమలు చేస్తుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అటు సీఎంతో పాటు ప్రభుత్వంలో ఉన్న మంత్రులు, అధికారులు పూర్తిస్థాయిలో సహకారాన్ని అందిస్తున్నారు.

### సొంత నిధులతో బాధితులకు బాసట

తన దృష్టికి వచ్చిన ఎటువంటి సమస్యనైనా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడంతో పాటు తన సొంత నిధులను ఇస్తూ బాధితులకు బాసటగా నిలుస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు కాకముందే పవన్ కళ్యాణ్ తన సొంత నిధులు కేటాయించడంలో ముందంజలో ఉన్నప్పటికీ ఉప ముఖ్యమంత్రి అయినా సరే ప్రభుత్వానికి ఎటువంటి భారం కలుగకుండా సొంత నిధులను మంజూరు చేస్తూ తనశైలిని కొనసాగిస్తున్నారు.

నాకు నువ్వు.. నీకు నేను

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో స్నేహపూర్వక వాతావరణం సృష్టించడంలో సఫలీకృతం అయ్యారని చెప్పవచ్చు. నాకు నువ్వు... నీకు నేను...అన్నట్లు పరిపాలన విషయంలో ఇద్దరు ఎక్కడ కూడా ఎటువంటి అవాంఛనీయ వాతావరణం ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు. కిందిస్థాయి క్యాడర్ సైతం కలిసిమెలిసి కార్యక్రమాలు చేసేలా చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తున్నారు.

### నామినేటెడ్ పదవులు దక్కించుకోవడంలోనూ సక్సెస్

నామినేటెడ్ పదవుల్లో సైతం కూటమి ప్రభుత్వంలో ఉన్న జనసేన తనకున్న ఓటు బ్యాంకు అనుగుణంగా పదవులు దక్కించుకోవడంలో సక్సెస్ అయ్యిందని చెప్పవచ్చు. ఎమ్మెల్సీతో పాటు మొదటి విడత నామినేటెడ్ పదవుల్లో మూడు చైర్మన్ పోస్ట్ లను దక్కించుకోవడంలో విజయం సాధించిందని చెప్పాలి. రెండో విడత నామినేటెడ్ పోస్టుల్లో సైతం చైర్మన్ స్థానాలను జనసేన కైవసం చేసుకుంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాదే విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



పొదిలి /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ గాదే విజయ్ కుమార్ గారి పుట్టినరోజు సందర్భంగా హోప్ ఫౌండేషన్ కి కుమార్ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా హోప్ ఫౌండేషన్ వారు భోజన వసతి కల్పించడం జరిగింది. ఈ భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలి చిన్న బస్టాండ్ లోని నిరుపేదలకు భోజనం పంపిణీ చేయడం జరిగింది ఈ భోజనం అందుకున్న నిరుపేదలు విజయ్ కుమార్ గారిని నిండు మనసుతో ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, బి నరసింహారావు, రాధా, బ్రహ్మ రెడ్డి పాల్గొన్నారు

## మున్సిపాలిటీలోని అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని సిపిఐ ధర్నా



అమరచింత వనపర్తి జిల్లా /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని 1,2,4,6,7 వార్డుల్లో నెలకొన్న అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ పట్టణ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ మునిసిపాలిటీ ఏర్పడి నాలుగున్నర సంవత్సరాలు దాటిన ఎక్కడి సమస్యలు అక్కడనే అపరిష్కృతంగా ఉన్నాయని ఆరోపించారు. చెత్త డంపింగ్ యార్డ్ ను తరలించాలని డిమాండ్ చేశారు. 3,4,7వ వార్డుల్లో మిలికిపోయిన సిసి రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. 4వ వార్డులో మహిళలకు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని తహసిల్దార్ కార్యాలయం నుండి కుమ్మరి గేరి వరకు నిరుపయోగంగా ఉన్న కాలువను మరమ్మతులు చేసి డ్రైనేజీ నిర్మించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ప్రమాదకరంగా మారిన 11, కెవి విద్యుత్ వైర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఇనుప స్తంభాలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలన్నారు. మంచినీటి సరఫరా సమయాన్ని పెంచాలని ఎప్పటికప్పుడు డ్రైనేజీలోని చెత్తను తీయాలని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ నూరుల్ నజీబ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అబ్రహం రవీందర్ శ్యాంసుందర్ లక్ష్మీనారాయణ సౌలు ఎర్రన్న తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆదివాసీ దళిత బహుజన వర్గాల రైతులు కన్నాయి గూడెం మండలం లో ఉండాలా వెళ్లి పోవాలా మంత్రి చెప్పాలి



కన్నాయిగూడెం /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ కన్నాయిగూడెం మండలం ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ప్రజలు ఇతర పార్టీ నాయకులు ఉండాలా కన్నాయిగూడెం మండలన్ని వదిలిపెట్టి వెళ్లాలానో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి చెప్పాలని అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగడలు రోజు రోజు కు శృతి మించి పోతున్నాయని అన్నారు అదేవిదంగా దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాట్లాడుతూ గత 20 సం నుండి పోడుగొట్టి సాగు చేసుకుంటాన్నా దళితుల భూముల మీద కన్నేసిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు అన్నతమ్ములు కలిసి మంత్రి అండ చూసుకొని దళితుల భూమి ఆక్రమించుకోవడం కోసం ప్రయత్నం చేస్తూ పెట్టిన తోటకూ నీళ్లు కట్టకుండా నోటికి వచ్చినట్టు దుర్భషాలు ఆడుతూన్నారాని అన్నారు అదేవిదంగా గతం లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వెయ్యలేదని భూమి గుంజుకోవడానికి ప్రయత్నంచేశారు నేడు సునారకాని విజయ కుమార్ అన్నతమ్ములు భూమి గుంజుకోవడమే లక్ష్యం గా గొడవ పెడుతూ దుర్భాషాలాడిన తాటి రాజబాబు మరియు తమ్ములపై పై ఎస్ సి ఎస్ టి అట్రాసిటీ కేసు కేట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు అదేవిదంగా ప్రభుత్వ అధికారులు తప్పు చేసిన కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ది చెప్పకుంటే ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ అమాయకత్వం ను ఆసరా చేసుకొని ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలపై దాడులు చేసే ప్రమాదం ఉన్నదాని అన్నారు దళితులైన సునార్కని విజయకుమార్ అన్న తమ్ములపై దాడి కి పాల్పడ పోయినా తాటి రాజబాబు వాళ్ళ తమ్ములపై అట్రాసిటీ కేసుపెట్టాలని బీజేపీ దళిత మోర్చా అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు



## యాదవుల సాంస్కృతికి ప్రతీక సదర్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): యాదవుల సాంస్కృతిక ప్రతీక సదర్ అని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. పేర్కొన్నారు. రాజకీయ, కుల మతాలకు అతీతంగా మాజీ ఎం పి అంజన్ కుమార్ యాదవ్. ఆధ్వర్యంలో ఎన్టీఆర్ గ్రౌండ్ లో నిర్వహించిన యాదవ్ సమ్మేళనంలో కార్పొరేటర్ విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్యమంత్రివర్యులు





ఎనుముల రేవంత్ రెడ్డి. మరియు కేబినెట్ బృందం పాల్గొన్నారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. మాట్లాడుతూ యాదవులు కనుల పండుగగా నిర్వహించే సదర్ దీపావళి సందర్భంగా ప్రతి ఏటా జరుగుతుందని, జంట నగరాల్లో అన్ని ప్రాంతాల్లో సదర్ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు యాదవ్, రాగం అభిషేక్ యాదవ్, గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, కిరణ్ యాదవ్, శివరాం యాదవ్, హరీష్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు..

# బీఆర్ఎస్ రైతు పోరుబాట అర్ధరహితం

### పదేళ్ల పాలనకు పదినెలల పాలనకు చర్చకు మెం రెడీ మీరు సిద్ధమా?

### డిసెంబర్ 9 కి రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేస్తాం

### జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి



ఆత్మకూర్ వనపర్తి జిల్లా /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): 10 ఏళ్ల పాలనలో అవినీతి, ఆక్రమాలకు పాల్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను విస్మరించి నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడం కోసం వనపర్తి జిల్లా కేంద్రంలో తలపెట్టిన రైతు నిరసన కార్యక్రమం అర్థరహితమని వనపర్తి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.సోమవారం ఆత్మకూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు నీతులు వల్లిస్తూ మొసలి కన్నీరు కారుస్తు ఆరాటం కోసమే వారి పోరాటం అని అన్నారు. మీది మాటల ప్రభుత్వం అయితే, మాది చేతల ప్రభుత్వం చెప్పింది చేస్తాం, చేసిందే చెప్తాం మీలా తిమ్మిని బొమ్మి చేయడం, కల్లబొల్లి కబుర్లు చెప్పడం మాకు రాదన్నారు. గత పందేడ్లు కాలంలో ఎగ్గొట్టిన రైతుబంధు డబ్బులు రూ. 7,600 కోట్లు చెల్లించిన మమ్మల్నా మీరు విమర్శించేది? అని ప్రశ్నించారు . పచ్చి రొట్టె విత్తనాల సబ్సిడీ కూడా చెల్లించక చేతులెత్తేస్తే, మా ప్రభుత్వం గత బకాయిలు అన్ని చెల్లించామని, పంట నష్టం జరిగితే నష్టపరిహారం సంగతి అటుంచి, కనీసం రైతులను పరామర్శించిన పాపాన పోలేదని ఆరోపించారు. రైతుబంధు పేరు చెప్పి ఎన్నో పథకాలను ఆటకెక్కించి, కేంద్రం నిధులు కూడా దాదాపు రూ 2,500 కోట్లు రాకుండా చేసి తెలంగాణ రైతుల సంక్షోభానికి కారణం మీరు కాదా అని ప్రశ్నించారు. రైతులకు రావాలసిన వ్యవసాయ యంత్రికరణ పరికరాలు రైతుబంధు పేరు చెప్పి రాయితీలన్ని రద్దు చేసింది నిజం కాదా అని అన్నారు. రుణమాఫీ నాలుగు వాయిదాలు పెట్టి చివరి వాయిదాలు సగం మందికే చెల్లించిన ప్రభుత్వం మీదని ప్రజా ప్రభుత్వంలో మొదటి పంట కాలంలోపే 25 రోజులలోనే 18 వేల కోట్లు నిధులు 22 లక్షల మంది రైతుల ఖాతలో జమ చేసిన ఘనత ప్రభుత్వానిదే అని అన్నారు. 10 నెలల ప్రజా పరిపాలనలో రైతులకు 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. డిసెంబర్ 9వ తేదీ వరకు రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులు అందరికీ రుణమాఫీ డిసెంబర్ లోపు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయానికి రూ 72,659 కోట్లు బడ్జెట్ కేటాయించి రికార్డు స్థాయిలో కేటాయింపులు చేశారు,. సన్న వడ్లుకు క్వింటాలు రూ.500 బోనస్, భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల సాయం, బీఆర్ఎస్ ప్రభుత్వంలో సాగు చేయని భూములకు కూడా రైతు బంధు ఇచ్చి రూ 25 వేల కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. మీ 10 ఏళ్ల పాలనకు మా ప్రజా ప్రభుత్వమైనా ఏడాది పాలనకు ఎక్కడైనా చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని మీరు సిద్ధమే నా అని ప్రశ్నించారు. తెలంగాణ రైతులు మిమ్మల్ని ఇప్పటికే తిరస్కరించారని, ఇకనైనా వ్యవసాయ రంగంలో నిర్మాణాత్మక సలహాలు, సూచనలు చేస్తే రైతాగం హర్షిస్తుందని లేదంటే చరిత్ర మిమ్మల్ని క్షమించదని అన్నారు. ఈ కార్యక్రమంలో మణి వర్ధన్ రెడ్డి, గణేష్, మహమ్మద్ రఫీక్, నాగేశ్వర్, ఖాజా,వంశి, వెంకట్రాంరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రవికూమార్ రెడ్డి,కొండన్న, కానాపురం లక్ష్మణ, చికెన్ వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

## మండలం లో సభ్యత్వ కార్యక్రమం విజయవంతం చేయండి



కన్నాయిగూడెం /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): కన్నాయిగూడెం మండలం ఐలపురం గ్రామ పంచాయతీ పరిధిలోబీజేపీ భూతు అధ్యక్షులు ఆలం నాగేష్ ఆధ్వర్యంలో బీజేపీ లోఐలపురం గ్రామలో బీజేపీ కార్యకర్తలసమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశం నుకు ముఖ్యఅతితిగా బీజేవైఎం అధ్యక్షులు సభ్యత్వ మండలకో కన్వీనర్ జనగాం ఆనంద్ ఈ సభ్యత్వ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నా పథకాల ప్రజలకు అందె విదంగా చూడాలని పీఎం విశ్వకర్మ పీఎం ఈ జీ పి పీఎం గ్రామీణ అవజ్ యోజన ద్వారా ప్రతి ఒక్కరుగృహనిర్మాణం చేసుకోవాలని అన్నారు అదేవిదంగా సభ్యత్వం తీసుకునే ప్రతి ఒక్కరికి కేంద్రప్రభుత్వం పథకాలు గురించి చెప్పాలని అన్నారు ఈ సమావేశం లో బీజేవైఎం మండల కార్యదర్శి కావేరి ఆనంద్ కార్యదర్శి సుధాకర్ రేగా శివకుమార్ మల్లెల అరుణ జోగాయ్య తదితరులు పాల్గొన్నారు

## షాపూర్ నగర్ లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



కుత్బుల్లాపూర్ /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ అడ్డమీది కార్మికులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా, బిపి, షుగర్, కిడ్నీ, లివర్, లాంటి పదహారు రకాల చికిత్స పరీక్షలు చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు రవిసింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడుకి హెల్త్ కార్డ్స్ చేయించడం జరిగింది.. అలాగే ఆరు నెలలకు ఒకసారి చెక్ చేయించుకోవాలని ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని బీపీ, షుగర్, ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండా ప్రతి ఒక్క కార్మికుడు ఆరోగ్యంగా ఉండాలని ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం పెట్టడం జరిగిందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న, శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, జాయింట్ సెక్రెటరీలు, కోశాధికారులు, ఆర్గనైజర్స్, అడ్వైజర్స్, మరియు కమిటీ సభ్యులు, మహిళలు, వృద్ధురాలు, వితంతువులు, వికలాంగులు, అదేవిధంగా అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొనడం జరిగిందని అలాగే నిత్యం కార్మికులతోనే ఉంటూ భవన నిర్మాణ కార్మికులు ఏలాంటి అనారోగ్యానికి గురి కాకుండా ఆరోగ్యంగా ఉండాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని తెలిపారు.. ఉచిత మెడికల్ క్యాంపులో పాల్గొన్న లేబర్ ఆఫీస్ డాక్టర్లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..

## పందుల యజమానులు పందులను రోడ్లమీద గృహాల మధ్య తిరగనించరాదు




రేపల్లె /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): పందుల యజమానులు తమ యొక్క పందులను రోడ్లమీద కానీ ఇల్లు మధ్యలో కానీ వదలకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు తెలియజేశారు పందుల యజమానులకు ఈరోజు రేపల్లె పురపాలక సంఘంలో సమావేశం ఏర్పాటు చేసి పందులను బయట వదిలి వేసినట్లయితే వాటి నిర్మూలించి చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని అధికారులు తెలియజేశారు వందల పెంపకానికి ప్రత్యేకంగా మున్సిపల్ చైర్ పర్సన్ కట్టా మాంగ మరియు శాంనిటరి ఇన్స్పెక్టర్ రామచంద్ర రావు కే సుబ్బారావు పాల్గొన్నారు.

## నాటు సారా కాసే స్థావరాలపై దాడులు



రేపల్లె /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): నిజాం పట్నం మండలం లోని జంపనివారిపాలెం పరిసర ప్రాంతాలలో నాటు సారా కాస్తున్నారు అని ఉన్న సమాచారం రావడంతో సోమవారం దాడులు నిర్వహించగా అందులో భాగంగా సుమారు మొత్తం 7 ప్లాస్టిక్ డ్రమ్ము లో నిల్వ ఉన్న 700 లీటర్ల బెల్లపు వూట ను ధ్వంసం చేయటం అయింది, ఇందులో భాగంగానే రెండు సారా బట్టి లను కూడా ధ్వంసం చేయటం అయింది ,ఈ దాడులలో నగరం ఎక్సైజ్ ఇనస్పెక్టర్ శ్రీరామ్ ప్రసాద్ తో పాటు ఎక్సైజ్ కానిస్టేబుల్స్ కే. వెంకట రమణ,పి శ్రీనివాసరెడ్డి,కే శ్రీనివాసరెడ్డి తో పాటు స్టేషన్ డ్రైవర్ పుషడపు భాస్కర్ పాల్గొన్నారు ఈ క్రమంలో భాగంగా ఎక్సైజ్ ఇనస్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా నాటు సారా కాచిన, అమ్మిన మరియు కలిగివున్న చట్ట పరిధిలో చర్యలు ఉంటాయి అని అన్నారు, ఎవరైనా సమాచారం ఇచ్చిన మంచి బహుమానం ఇవ్వగలమని అన్నారు, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారు అని హామీ ఇచ్చారు.

## స్మశానానికి స్థలం కేటాయించండి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన పార్వతీపురం గ్రామస్తులు



చాట్రాయి /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామ నివాసులైన కల్లేపల్లి , మల్లయ్య, వసంతరావు, మహేష్, వసంతరావు,రాజేష్ మరియు ఎస్సీ మాదిగ కులమునకు చెందిన దళితులు రాసు కున్న అర్జీ విన్నపములు. పర్వతాపురం గ్రామంలోని ఎస్సీ దళిత ఏలూరు జిల్లా చాట్రాయి మండలంలోని పర్వతా పురం గ్రామంలో స్మశాన స్థలం లేక 80 ఎస్సీ దళిత కుటుంబాలవారు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాము. ఇటీవల కల్లేపల్లి భాగ్యమ్మ , వెంకటేశ్వరరావు అనారోగ్య కారణంగా చనిపోవడం జరిగింది. మృతదేహాన్ని ఖననం చేయటం కోసం చేతి కొచ్చిన వరి పంటను తొక్కుకుంటూ వారి భూమి వద్దకు తీసుకువెళ్లి ఖర్మకాండ చేయాల్చన పరిస్థితివచ్చింది. మరణించిన వాళ్ళని అంత్యక్రియలుచేయుటకు,సొంత భూములు ఉన్న వాళ్లు సొంత స్థలంలో దహన కార్యక్రమాలు చేయటం, సొంత స్థలాలు లేని వాళ్ళు చెరువుల ముందు, రోడ్డు మార్జన్ లో దహన కార్యక్రమాలు చేస్తున్నారు. వేసవిలో సరేసరి. వర్షాకాలం అయితే మృతదేహాన్ని తీసుకు వెళ్ళటానికి దమ్ము చేసిన పొలాల్లోని బురదలోపడి, వరి పొలాల్లో నూర్చిన వరి పంటను తొక్కు కుంటూ వెళ్ళి, శవాలను ఖననం చేయుటకు తీవ్ర ఇబ్బందులుపడుతున్నాము. 'స్మశానం లేక' ఎవరు పొలంలో వాళ్ళు ఆ యొక్క మృతదేహాన్ని చేతికి వచ్చిన పంట పొలం తొక్కుకుంటూ తీసుకువెళ్లాల్సి వస్తుంది. ఎన్ని ప్రభుత్వాలు మారిన మా దళితుల పరిస్థితులు ఏమాత్రం మారలేదు. ప్రతి దళిత వాడలో కమ్యూనిటీ హాలు, స్మశాన వాటిక ప్రభుత్వం కల్పించాలని ప్రతిపాదన చేయడం తప్ప, ఆచరణకు నోచు కోవటంలేదు.అధికారులకి చెప్పిన పట్టించుకోవటం లేదు.గతంలో ఉన్న ఎమ్మార్వో విశ్వనాథ్ గారికి ఈ సమస్యను స్పందన అర్జీలో దళితులు అందరం కలసి అంద జేయటం జరిగింది. ఇదిగో చూస్తాం అదిగో చూస్తామని కాలం గడిపారు తప్పా మాకు స్మశాన భూమి చూపించ లేదు. ఇప్పటి కైనా తమరు పర్వతాపురం ఎస్సీ దళిత కాలనీకి స్మశానం కోసం స్థలం చూపించి న్యాయం చేయగలరనికోరుతున్నాము. వ్యవసాయ శాఖ కార్యకసంఘం చాట్రాయి మండల కార్యదర్శి కొమ్ము ఆనందం, కల్లేపల్లి మల్లయ్య, రాజేష్,సురేష్, నరసింహారావు,జోగారావు,సత్యం,రాఘవేంద్ర వెంకటేశ్వరరావు, రాంప్రసాద్ కృష్ణ ,వసంతరావు వెంకటేశ్వరరావు నాగేశ్వరరావు, తదుపరులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థికి అభినందన



రేపల్లె /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): స్థానిక శ్రీ ఏబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి ఏ రెండవ సంవత్సరం చదువుచున్న విద్యార్థి పి. ప్రిన్స్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ యువజనోత్సవాల సందర్భంగా నిర్వహించిన వకృత్వ పోటీలలో ద్వితీయ బహుమతి ని కైవసం చేసుకొన్నాడ ని సోమవారం కళాశాల సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీసీ రవి చంద్ర కుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎమ్ దాసు,అధ్యాపకులు ఎం. భీమయ్య, డి సంపూర్ణ రావు. తదితరులు అభినంధించినారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపిఐ డిమాండ్



చాట్రాయి /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలం రాష్ట్ర ప్రజలపై కూటమి ప్రభుత్వం దీపావళి సందర్భంగా విద్యుత్ భారాన్ని మోపడం విచారకరమని సిపిఐ నాయకులు నిమ్మగడ్డ నరసింహా, చెంగల వెంకటేశ్వరరావు, కొమ్ము ఆనందం అన్నారు. ప్రజలు ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని మళ్ళీ ఇప్పుడు ఇందన సర్ధుబాటు చార్జీల పేరుతో నవంబర్ నెల నుండి ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపడం తగదన్నారు. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు తగ్గించాలని పోరాటం చేసిన టిడిపి,జనసేన పార్టీలు ఇప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని లేకుంటే వామపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని తెలిపారు.

## 2023-2024 టెన్త్ క్లాస్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు



రాజవొమ్మంగి, అక్టోబర్ 28/జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో 1992 విద్యా సంవత్సరంలో చదువుకొన్న పూర్వ విద్యార్థులందరూ 2023-24 సంవత్సరం టెన్త్ పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ అధ్యక్షతన సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు ప్రస్తుత విద్యార్థులు సమక్షంలో ఫస్ట్,సెకండ్,థర్డ్,ఫోర్తు ర్యాంకు లు సాదించిన విద్యార్థులకు, అలాగే ఒక్కొక్క సబ్జెక్ట్ అత్యధిక శాతం మార్కులు వచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు వాటి వివరాలు ఇలా ఉన్నాయి ప్రథమ ఉత్తమ విద్యార్థి కుమారి తోలాటి జ్యోతి532/600 మార్కులు,ద్వితీయ ఉత్తమ విద్యార్థి అయినవిల్లి ఆనంద్ 527/600 మార్కులు,తృతీయ ఉత్తమ విద్యార్థి మన్నేపల్లి స్నేహలత524/600మార్కులు, చతుర్థ ఉత్తమ విద్యార్థి అపూర్వ సుప్రియ,517/600మార్కులు,సబ్జెక్టుల వారీగా ఉత్తమ విద్యార్థులు తెలుగు బగ్గు భువనేశ్వరి 99/100 మార్కులు,హిందీ రాయి ఉమామహేశ్వరీదేవి 66/100మార్కులు,ఆంగ్లము కంగల చైతన్య కుమార్ దొర 89/100 మార్కులు,గణితశాస్త్రం మాడా నాగ సిద్ధార్థ98/100మార్కులు,విజ్ఞాన శాస్త్రం శ్రీకాకుళపు షన్ముఖ జస్వంత గణేష్ 85/100 మార్కులు, సాంఘిక శాస్త్రం దశరథ దేవి శ్రీ సత్య కౌసల్య 89/100 మార్కులు కందిపల్లి వీరలక్ష్మి 89/100మార్కులు వచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ తెలిపారు ఈకార్యక్రమంలో శ్రీనివాస్ శర్మ, భోజనపల్లి నాగేశ్వరరావు,చిన్ని రాంబాబు,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

### ఆర్డీవో కార్యాలయంలో జరిగిన
## గ్రీవెన్స్ కు ఐదు ఫిర్యాదులు నమోదు



రేపల్లె /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం నందు రెవెన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యక్షతన ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వ హించట జరిగినదని ఆర్డిఓ రామలక్ష్మి తెలియజేశారు సదరు కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు తెలియజేస్తూ1.ఇసుకపల్లి గ్రామం రేపల్లె మండలం నుంచి సుబ్బినేని రాజ్యలక్ష్మి భర్త సుబ్బినేని బసవ పూర్ణయ్య అనువారు వారి పేరు న గల భూమిని అడంగల్ నందు నమోదు చేయవలసినదిగా కోరుతూ ఒక అర్జీ 2. నల్లూరి వారి పాలెం గ్రామం రేపల్లె మండలం నుంచి ఆల్లముడి కృష్ణమూర్తి తండ్రి కోటయ్య అనువారు ఇంటి పన్ను మార్చ వలసినదిగా కోరుతూ ఒక అర్జీ 3.చావలి గ్రామం వేమూరు మండలం కాపురస్తుడైన నాంచారయ్య తండ్రి చెంచయ్య అనువారు వారికి గల భూములకు పట్టాదారు పాసపుస్తకాలు మంజురూ చేయ వలసినదిగా కోరుతూ ఒక అర్జీ 4. కూచిపూడి గ్రామం నిజాంపట్నం మండలం నుంచి కేసన రామస్వామి తండ్రి అచ్చుయ్య అనువారు రిజిస్టర్ ఆఫ్ రైట్స్ నందు రెక్టి ఫికేషన్ కొరకు దాఖలు పరిచిన ఒక అర్జీ 5. కూచిపూడి గ్రామం నిజాంపట్నం మండలం కాపురస్తుడైన కేసన అభిలాష్ తండ్రి కేసన శ్యాం కుమార్ అనువారు రిజిస్టర్ ఆఫ్ రైట్స్ రెక్టి ఫికేషన్ నిమిత్తం దాఖలు పరిచిన ఒక అర్జీ మొత్తం 5 ఆర్జీ లు వచ్చినవి.

## పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో మెగా రక్తదాన శిబిరం....
### రక్తదానం చేయడానికి అందరు ముందుకు రావాలి...
### అందరు రక్తదానం చేయండి ప్రాణ దాతలుగా నిలవండి.....
### పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) సందర్భంగా పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారి సహకారంతో, పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదానం శిభిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమ శిబిరాన్ని ముఖ్య అతిధిగా పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ హాజరై పోలీస్ అధికారులతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అమరవీర జవానులను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా కమీషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. రక్తదానం చేయడానికి అందరూ ముందుకు రావాలని , ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసే ప్రాణ దాతలుగా మారాలని అన్నారు. అన్నిటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని సూచించారు. సకాలంలో రక్తం అందించలేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయ్యారని, రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని అన్నారు. రక్తదానం ఇవ్వడానికి వాలంటరీగా వచ్చిన వారి అందరిని సీపీ అభినందనలు తెలిపారు. శిబిరంలో పోలీసులతో పాటు, స్థానిక యువత 400 మంది పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేయడానికి రావడం, ఎంతో అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. సీపీ రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, పెద్దపల్లి ఏసిపి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపెల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు సిబ్బంది, లయన్స్ క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.




## మద్దిర్యాల గ్రామంలో ఇంటి పెద్దను కోల్పోయిన
### పలు కుటుంబాలను పరామర్శించిన :-ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.....



రామగుండం /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): రామగుండం:అక్టోబర్ 28.సోమవారం అంతర్గాం మండలం మద్దిరాల గ్రామంలో స్వర్గీయ మాటేటి శంకర్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో తుది శ్వాస విడిచిన విషయాన్ని తెలుసు కొని, వారి నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మాటేటి శంకర్ మృతికి సంతాపం తెలిపి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అనంతరం మృతుడికి భార్యతో పాటు ఆడపిల్లలు 6 సం"లు 9 సంవత్సరాల వయసు గల కుటుంబం ఇంటి పెద్ద దిక్కున కోల్పోయి శోకసంద్రంలో రోదిస్తున్న వారి పిల్లల చదువుల విషయంలో గానీ, మృతుడి భార్యకు ఉపాధి విషయంలో గానీ అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి భరోసా కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### బాలల చట్టాలను మరింత కట్టుదిట్టంగా
## చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది
### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య....



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ/అక్టోబర్ 28(జనం రిపోర్టర్): నందిగామ పట్టణం రైతుపేట ఓసి క్లబ్ నందు బాలల చట్టాలపై అవగాహన సదస్సు మరియు సామర్థ్యం పెంపుదల కార్యక్రమంలో సోమవారం నాడు ఐసిడిఎస్ సిడిపిఓ భాగ్య రేణుక అంగన్వాడి కార్యకర్తలు (టీచర్లు) సహాయకులు (హెల్పర్లు) మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్న శాసనసభ్యులు తంగిరాల సౌమ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాకు ఇష్టమైన శాఖలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఒకటి. మహిళలే ముందుండి ఈ వ్యవస్థను నడిపిస్తారు. చాలా బలవర్ధకమైన పౌష్టికాహార నాణ్యమైన ఆహారాన్ని తల్లి,బిడ్డలకు అందిస్తారు. గత వైసిపి ప్రభుత్వం లో ధైర్యంగా రోడ్డు మీదకు వచ్చి ధర్నాలు పోరాటాలు చేసిన వ్యవస్థ ఈ అంగన్వాడి వ్యవస్థ. నారా చంద్రబాబునాయుడు హయాంలోనే అంగన్వాడి కార్యకర్తలకు మరియు సహాయకులకు వేతనాలు పెంచడం జరిగినది. నాణ్యమైన బాలామృతాన్ని మరల రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత నారా చంద్రబాబునాయుడు కు దక్కుతుంది. అంగన్వాడీ వ్యవస్థ తయారుచేసే చిక్కీలు మరియు పౌష్టికాహారాలు పిల్లల పెరుగుదలకు ఎంతగానో దోహదపడతాయి. నేటి బాలలే రేపటి పౌరులు వారి ఆహార స్థితిగతులు బాగుంటేనే వారి యొక్క మానసిక స్థితి మరియు ఉల్లాసం అన్ని బాగుంటాయి. బాల్య వివాహాలు ఎక్కడికక్కడ నిరోధించి అరికట్టే ఏకైక వ్యవస్థ అంగన్వాడీ వ్యవస్థ. చిన్నపిల్లలను మరియు వారి తల్లిదండ్రులను వివేకవంతులను చేసి బాల్యవివాహాలను అరికట్టాలి. అంగన్వాడి వ్యవస్థ ఒక మాటలో చెప్పాలంటే చాలా బలవర్ధకమైన వ్యవస్థ. మీకు ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా నా కార్యాలయానికి వచ్చి నాతో మాట్లాడి మీ సమస్యను పరిష్కరించుకోవచ్చని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు. చివరిగా అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు మరియు సిడిపిఓ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ని శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అందజేయడం జరిగినది.

### రామగుండం ఎన్టిపిసి ఆధ్వర్యంలో, రోహిణి ఫౌండేషన్ సహకారంతో మంథని గ్రామంలో
## కాంప్రహెన్సివ్ డెంటల్, అనీమియా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ప్రారంభోత్సవం....

రామగుండం /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): సోమవారం రామగుండం ఎన్టీపీసీ రోహిణి ఫౌండేషన్ సహకారంతో, ఈరోజు మంథని క్యాంప్ స్క్రీనింగ్‌లో భాగంగా మాన్యాంప్ స్క్రీనింగ్‌లో డెంటల్, అనీమియా భాగమైన డెంటల్‌ను ప్రారంభించారు. ప్రాజెక్ట్ ఐరన్, హెల్తీ చైల్డ్ చొరవ. ఈ కార్యక్రమానికి భారతీయ సాంకేతిక, ఆర్థిక సహకారం పరిశ్రమలు, వాణిజ్య శాసన వ్యవహారాల మంత్రి దుద్దిల్ల. శ్రీధర్ బాబు, పెదపల్లి అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్,




ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు 50 సంవత్సరాల సేవ, 40-సంవత్సరాల మైలురాయితో పాటుగా సమాజాభివృద్ధికి ఎన్టీపీసీ లో కొనసాగుతున్న నిబద్ధతలో భాగంగా ఈ ప్రారంభోత్సవం జరిగింది. రామగుండం యూనిట్ యొక్క కార్యాచరణ నైపుణ్యం. గత మూడు సంవత్సరాలలో, రామగుండం ఎన్టీపీసీ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమాల ద్వారా స్థానిక సంఘాలను మార్చింది. గుర్తించదగిన విజయాలు, విద్య, తరగతి గది



నిర్మాణం, ఫర్నిచర్ సదుపాయం, డిజిటల్ తరగతి గదుల ద్వారా 78,781 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చడం. ఆరోగ్యం: ఆసుపత్రులు, బ్లడ్ బ్యాంక్‌లు, మొబైల్ హెల్త్ క్యాంపులతో సహా వైద్య సదుపాయాలతో 105 గ్రామాల నుండి 155,500 మంది వ్యక్తులకు మద్దతునిస్తున్నారు. నీటి సౌలభ్యం: సుమారు 204,500 నివాసితులకు మంచినీటిని అందించడం. విద్యుత్ యాక్సెస్: 225,000 మంది వ్యక్తుల కోసం లైట్ హోమ్‌లకు సోలార్ స్ట్రీట్‌లైట్లు, గ్రిడ్ కనెక్షన్‌లను ఇన్‌స్టాల్ చేయడం. గత సంవత్సరం, ఎన్టీపీసీ రోహిణి ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఓరల్ హెల్త్ క్యాంపెయిన్‌ను ప్రారంభించింది, ఇది 50 కంటే ఎక్కువ పాఠశాలల్లోని 10,000 మంది నిరుపేద బాలికల విద్యార్థులకు అత్యుత్తమ-నాణ్యత దంత సంరక్షణను అందించింది, ఫలితంగా మెరుగైన ఆరోగ్య ఫలితాలు వచ్చాయి. ఈ సందర్భంగా ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన శరీరం యొక్క ప్రాముఖ్యతపై ఉద్ఘాటించారు, ఎన్టీపీసీ దాని వివిధ సిఎస్ఆర్ కార్యకలాపాలతో రాబోయే తరాన్ని ఉద్ధరించేందుకు సాధికారతను కొనసాగిస్తుందని హామీ ఇచ్చారు. ఇది ఆరు నెలల హెల్త్ అసెస్‌మెంట్ , ఫాలో అప్ క్యాంప్, 12000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఈ చొరవ నుండి ప్రయోజనం పొందుతారు. ఇది జిల్లా పరిపాలన ద్వారా నిర్వహించబడింది, రామగుండం ఎన్టిపిసి ద్వారా నిధులు సమకూర్చబడింది.




## యటపాక మండలంలో 20 కుటుంబాలు జనసేనలో చేరిక



ఎటపాక /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం కన్నాయిగూడెం పంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో జనసేన పార్టీ యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకట్ ఉపాధ్యక్షులు గోవింద్ వెంకటేష్ ల ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి 20 గిరిజన కుటుంబాలు జనసేన పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా ఎటపాక జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజానీకం అందరు కూడా ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలు వారి యొక్క సిద్ధాంతాల నచ్చి జనసేన పార్టీలో చేరడం జరుగుతుంది అని ఒక నీతి నిజాయితీ గల నాయకుడికి మనం కూడా అండగా ఉండాలని ప్రజానీకం మొత్తం భావిస్తూ ఉన్నారు అని రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగా జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెనుబల్లి వెంకటేశ్వర్లు పెనుబల్లి ముత్తయ్య పెనుబల్లి వెంకటేశ్వర్లు పెనుబల్లి శ్రీను సరియం భాస్కర్ మీడియం బాబురావు వర్స సురేష్ కుంజా వెంకటేష్ పెనుబల్లి భాస్కర్ పెనుబల్లి చందు పద్దం చందు బత్తుల నాగరాజు జనసేన పార్టీ నాయకులు సత్యనారాయణమ్మ యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకట్ ఉపాధ్యక్షులు గోవింద్ వెంకట్ కార్యదర్శి కుంజ అర్జున్ కొమ్ము మహేష్ కొమ్ము వినయ్ ఎస్ కే సాయి దేగల రాఘవులు కాకటి శశాంక్ నవీన్ జలకం శ్రీను తోట ఏడుకొండలు ఇంకా అధిక సంఖ్యలో జనసైనికులు గ్రామస్తులు పాల్గొన్నారు

## మాంసపుశాల ఏర్పాటుకు స్థల పరిశీలన



నార్పల/అక్టోబర్ 28(జనం రిపోర్టర్): మండల కేంద్రంలో మాంసపు విక్రయశాల ఏర్పాటుకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. సోమవారం రోజు కూతలేరు సమీపంలో మాంసపు శాల ఏర్పాటుకు స్థలాన్ని ఈఓ ఆర్డి శైలజ రాణి, స్థానిక మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్యామల పరిశీలించారు. మాంసం విక్రయం దారులు ప్రస్తుతం బహిరంగ ప్రదేశాల్లో విక్రయాలు సాగిస్తున్నారని, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా తగిన చర్యలు తీసుకుంటున్నామని శైలజ రాణి, పంచాయతీ కార్యదర్శి శ్యామల తెలిపారు.

## వైద్య కళాశాలకు మృత దేహం అందచేత



నిజామాబాద్ జిల్లా /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): వైద్య కళాశాలకు తన తల్లి మృతదేహాన్ని అందజేసి సమాజం పట్ల బాధ్యతను చాటుకున్నారు.రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యం లో బోధన్ లో స్వర్గస్తురాలైన కమల మృతదేహాన్ని వారి కూతుర్ల ఆదేశానుసారం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ వైద్య కళా శాల ప్రయోగశాలకు అందజేశారు. కమల 15 రోజుల ముందే తన కూతుర్లు స్వర్ణలత, హేమలత కి తన తదనంతరం తన మృత దేహాన్ని ప్రయోగశాలకి ఇవ్వమని కోరడంతో సోమవారం వారు తన తల్లి కమల మృతదేహాన్ని రెడ్ క్రాస్ నిజామాబాదు జిల్లా శాఖ ద్వారా ప్రయోగశాలకు ప్రొఫెసర్ రవీనా పౌల్ , ప్రొఫె సర్ డా.బాల్ రాజ్ కి ఇచ్చారు. ఇప్పటివరకు రెడ్ క్రాస్ ద్వారా 14 మృతదేహాలని ప్రభుత్వ కళాశాలకు అందచే సారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు తోట రాజశే ఖర్, కమల కూతుర్లు స్వర్ణ లతా గోపి , హేమలత కృష్ణ బంధువులు పాల్గొన్నారు.

## ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (రూడ ) డి కేటగిరి పై
## ఎన్టిపిసి కాంటాక్ట్ కార్మికుల ఆశ నెరవేరబోయింది....
### ముఖ్యమంత్రి, మంత్రి ఎమ్మెల్యే లకు స్వీట్లు పంచుకుంటూ
### ఆనందోత్సవాలతో కృతజ్ఞతలు తెలిపిన కాంటాక్ట్ కార్మికులు....



రామగుండం/అక్టోబర్ 28(జనం రిపోర్టర్): రామగుండం:అక్టోబర్ 28. ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క కి ,ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో రుడా ఏర్పాటుకు కృషిచేసిన రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ కి కృతజ్ఞతలు తెలిపిన ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికులు. రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (రుడా) ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ పట్ల ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(రుడా) ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ రావడం పట్ల ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఎన్టిపిసి లేబర్ గేట్ వద్ద కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. కాంట్రాక్టు కార్మికులు స్వీట్లు పంపిణీ చేసి ,కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ రుడా ఏర్పాటుకు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో రామగుండంతో పాటు పరిసర ప్రాంతాలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని అన్నారు. అంతేకాకుండా కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు తో పాటు స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నేతలకు కాంట్రాక్టు కార్మికులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.



## కలెక్టర్ ఆదేశాలతో విధులు నుంచి
## కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ సలోమిని సస్పెండ్



రాజవొమ్మంగి,అక్టోబర్ 28 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో అక్రమంగా బియ్యం నిల్వ చేసి విద్యార్థులతో బియ్యం బస్తాలు మోయించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. సలోమిని విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని సోమవారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు ఈసందర్భంగా స్థానిక ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఛాంబర్లో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికల కళాశాలలో ఈనెల 24వ తారీఖున కళాశాలలో అక్రమంగా నిల్వ చేసిన బియ్యం విషయం వెలుగులోకి వచ్చినందున దీనిపై గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి ని ప్రాథమిక విచారణ చేసి నివేదిక సమర్పించమని ఆదేశించడం జరిగిందని తదుపరి ఈ నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ యల్. సలోమిని విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు అలాగే బియ్యం అక్రమ నిల్వ ఉంచినందుకు సహకరించిన సిబ్బంది పై పూర్తి స్థాయి విచారణ చేసి నివేదికను 10 రోజుల్లో సమర్పించే విధంగా గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ రాజు ను విచారణ అధికారిగా నియమించడం జరిగిందని ఆయన తెలియజేశారు విచారణలో రుజువైతే బియ్యం అక్రమ నిల్వకు సహకరించిన సిబ్బందిపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అయన తెలిపారు

### అవినీతి కి తావులేకుండా
## తెలంగాణ యూనివర్సిటీని అభివృద్ధి చేయండి....
### పలు సమస్యలు పరిష్కరించలని వైస్ ఛాన్సలర్ కు పి డి ఎస్ యు వినతి...




నిజామాబాద్ జిల్లా /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): తెలంగాణ యూనివర్సిటీ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని , యూనివర్సిటి లో అవినీతికి తావులేకుండా చూడాలని తే,యూ పి.డి.ఎస్.యూ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రో.యాదగిరి రావుకు వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ కబ్జాకు గురవుతున్న యూనివర్సిటీ భూములపై న్యాయపరంగా ముందుకు పోవాలని , గర్ల్స్ హాస్టల్ పనులు త్వరగా ప్రారంభించాలని , యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజీ నిర్మించాలని, విద్యార్థుల నుండి మెస్ ఛార్జీలు వసూలు చేయొద్దని , రెగ్యులర్ నియామకాలు జరగాలని, స్పోర్ట్స్ కి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి స్పోర్ట్స్ పరికరాలు అందుబాటులో ఉంచాలని , హెల్త్ సెంటర్ లో స్టాఫ్ ,మెరుగైన భోజనం అందించాలని , ఇంటిగ్రేటెడ్ కోర్సుల సర్టిఫికెట్లకు ఎటువంటి డబ్బులు తీసుకోవద్దని , రెగ్యులర్ క్లాసులు జరిగేటట్టు చూడాలని కోరారు . ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యి జిల్లా ఉపాధ్యక్షులు ప్రిన్స్, యూనివర్సిటి కార్యదర్శి జయంతి, తే.యూ పి.డి.ఎస్.యూ నాయకులు రవీందర్, అక్షయ్, బిందు, ఆకాశ్, మోహిత్,,విజయ్,నితిన్, హనుమండ్లు , రాకేష్, చందు,తరుణ్,సాయి,బాలాజీ , తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు సొసైటీ 2.02 లక్షలు లాభాల పంపిణీ




రేపల్లె /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): ఇసుకపల్లి చేనేత సహకార ఉత్పత్తి మరియు విక్రయ సంఘం లో పనిచేస్తున్న కార్మికులకు సోమవారం లాభాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ లాభాలు పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడుతూ గతంలో కన్నా లాభాలు తగ్గటం బాధాకరమన్నారు 2023 నుండి 24 సంవత్సరం వరకు సాధించిన లాభాలు రెండు లక్షల రెండువేల ని తెలియజేశారు చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు తన సోదరునితో చర్చించి పరిష్కార మార్గం చూపిస్తామని ఆయన తెలియజేశారు చేనేత ఉత్పత్తులను ఆయన పరిశీలన చేశారు ఈ సందర్భంగా ఏడీ హ్యాండ్లూమ్స్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ షేరు ధనం పై డివిడెంట్ 18 ,159 రూపాయలు వేతనములపై బోనస్ 49 వేల 475 రూపాయలు సిబ్బంది బోనస్ 19వేల 67 రూపాయలు ప్రభుత్వ డివిడెంట్ 12,132 రూపాయలు మొత్తం 98,833 పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. చేనేత రంగంలో పని చేస్తున్న కళాకారులకు ప్రభుత్వం నుండి ప్రోత్సాహకాలు అందించవలసి ఉందన్నారు అదేవిధంగా గతంలో చేనేత సహకార రంగంలో పనిచేస్తున్న కార్మికులకు అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరాలని ఆయన తెలియజేశారు అలాగే వస్త్రములు అమ్మకంపై రిబేటు ఆరోగ్య భీమా పావలా వడ్డీ చేకూరేదని ప్రస్తుతం వాటిని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు పాత బకాయిలు రావాల్సి ఉందన్నారు సదరు బకాయిలను విడుదల చేసి మరల పథకాలను పునరుద్ధరించి సంఘములను బలోపేతం చేయడం ద్వారా చేనేత కార్మికులకు జీవనోపాధి మెరుగుపరుచుటకు అవకాశం కల్పించవలసిందిగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు చేనేత కార్మికులకు త్వరలో శిక్షణ ఇచ్చి పట్టు చీరలు నేసే విధంగా చర్యలు తీసుకుంటామని తద్వారా చేనేత కార్మికులకు అధిక వేతనం లభిస్తుందని ఆయన తెలియజేశారు ఈ సందర్భంగా మేనేజర్ కౌతారపు శోభన్ బాబు మాట్లాడుతూ చేనేత రంగానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందించాల్సి ఉందన్నారు వస్త్రాలపై రిబేటు ఇస్తే ఎంతో ప్రోత్సహికంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కౌతారపు నాంచార రావు కౌన్సిలర్ ఆకురాతి గంగమ్మ పాల కేంద్రం అధ్యక్షుడు స్వతంత్ర తేజ కుమార్ అడిగోపుల శివశంకర్ చేనేత కార్మికులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై కలెక్టర్ ను కలిసిన హెచ్ఆర్సీఐ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ కుమార్....



రామగుండం /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): అంతర్గాం మండలము, కుందనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల అక్బర్ నగర్ కాలనీలో ఎన్టిపిసి యాష్ పాండు వలన భూగర్భ జలాలు కలుషితమై, కాలనీవాసులకు త్రాగు నీటి సమస్యలు ఎదుర్కొంటున్నారని, మిషన్ భగీరథ పథకము క్రింద ఓ హెచ్ ఎస్ ఆర్ వాటర్ ట్యాంకు నిర్మించిన దానికి పైపులైను ఏర్పాటు చేసి ,అట్టి ట్యాంకునకు త్రాగునీటి సరఫరా చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసామని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు రాజేందర్ కుమార్ తెలిపారు. ఈ విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే పరిష్కారం చేస్తామని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కమిషన్ ఫర్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు రాజేందర్ కుమార్, అజీజ్, రవికుమార్, చంద్రయ్య, చాంద్ పాషా, ఐలమ్మ, కరుణ, హెచ్ ఆర్ సి ఐ సభ్యులు గడ్డం సతీష్, బోయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యన్. టి. అర్ భద్రత భరోసా పెన్షన్ లు పంపిణీ జి.రఘునాథ రెడ్డి



బాపట్ల /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యన్. టి. అర్ భద్రత భరోసా పెన్షన్ లు పంపిణీ చేయు సిబ్బంది తో సాయంత్రం మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి పురపాలక సంఘ కౌన్సిల్ హాల్ నందు సచివాలయలా వారీగా సమీక్షించారు. పెన్షన్ పంపిణీ చేయు సిబ్బందిని కేటాయించబడిన లబ్ధిదారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. 1 నవంబర్ తెల్లవారుజామునుండే లబ్దిదారులకు పెన్షన్ ల పంపిణీ జరగాలన్నారు. ఎట్టి పరిస్థితులలోను పెన్షన్ల పంపిణీలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకొనడంలో వెనుకాడేది లేదన్నారు. సచివాలయాల వారీగా నియమించిన నోడల్ అధికారులందరూ పెన్షన్ల పంపిణీ తీరును ఎప్పటికప్పుడు కార్యాలయమునకు తెలియజేస్తూ పెన్షన్ల పంపిణీ వేగవంతం అయ్యేలా చూడాలని సూచించారు. ఈ సమావేశము నందు మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి శ్రీ.మల్లికార్జున రావు, మునిసిపల్ మేనేజర్ పి. లక్ష్మయ్య, రెవెన్యూ ఆఫీసర్ షేక్. జబ్బార్, పురపాలక సంఘం సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## సమాఖ్యా గ్రూప్ సంఘాల డబ్బులు బ్యాంకులో హెూల్డ్

### సహకార బ్యాంక్ ఎదుట గ్రూప్ సభ్యుల ఆందోళన...



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): తిరుమల పరస్పర సహాయక సంఘానికి సంబంధించి గ్రూ పు సభ్యులు పొదుపు చేసు కున్న డబ్బులకు సంబంధిం చిన అకౌంట్ ను, బ్యాంకు సిబ్బంది ఎందుకు హెూల్డ్ లో పెట్టారో సమా ధానం చెప్పాలని గ్రూప్ సంఘాల అధ్యక్షురాలు శశిరేఖ, సంఘాల సభ్యులు ప్రశ్నిం చారు. మెప్మా శాఖ పరిధిలోని సమైక్య సంఘాల గ్రూప్ సభ్యులకు సంబంధించి బ్యాంకులో ఎలాంటి లావా దేవీలు చేయరాదని గ్రూప్ గ్రూప్ సంఘాల సభ్యుల డబ్బులను బ్యాంకులో హెూల్డ్ లో పెట్టారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గౌతమ్ నగర్ లోని తిరుమల పరస్పర సహాయక సంఘ సభ్యు లు నగరంలోని గోల్ హను మాన్ వద్దగల సహకార బ్యాంకు ఎదుట ఆందోళన చేపట్టారు. సి ఓ లావణ్య కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిర సన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అనుమతి లేకుండా ఎలా అకౌంటు హెూ ల్డ్ లో పెట్టారని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని పై సమాధానం చెప్పాలని సదరు బ్యాంకు మేనేజర్ ను నిలదీశారు. సిఓ లావణ్య, ప్రమేయంతోనే హెూల్డ్ లో పెట్టినట్లు మేనేజర్ చెప్పాడని మహిళలు పేర్కొన్నారు. ఈ విషయమై పిడికి ఫోన్ చేసిన లిఫ్ట్ చేయడం లేదని సంఘ సభ్యులు వాపోయారు. పూర్తిగా మెప్మా అవినీతిమ యం అయిందని, సిఓ నుంచి మొదలుకొని ప్రతి ఒక్కరు అవినీతికి పాల్పడుతున్నట్లు సమాఖ్యా సభ్యులు ఆరో పించారు. మెప్మా శాఖలో అసలేం జరుగుతుంది.. జిల్లా కలెక్టర్ ఈ విషయమై వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలని వారు కోరారు.

## "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి

### "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్



/అక్టోబర్ 28(జనం రిపోర్టర్): చట్టపరిధిలో విచారించి అర్జీలు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఫిర్యాదీదారులకు భరోసా కల్పించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీ దారులు వారి కష్టాలను, బాధలను, వివిధ సమస్యలను స్వయంగా ఎస్పీ గారికి విన్నవించుకున్నారు. ఎస్పీ గారు వారి సమస్యలను విని, వారు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగ పరిష్కరించి, బాధితులకు న్యాయం చెయ్యాలని ఆదేశించారు. అర్జీలను చట్టపరిధిలో విచారించి పరిష్కరిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో 44 మంది ఫిర్యాది దారులు అర్జీలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి.ఆర్.ఎస్ ఇంచార్జ్ సీఐ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన మూడు ఇసుక ట్రాక్టర్లు



ఎటపాక /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏటపాక మండలంలో గుండాల ర్యాంపు నుంచి గొల్లగట్ట మీదుగా ఏటువంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం పై ఏటపాక సర్కిల్ఇన్స్పెక్టర్ ఎం కన్నప్ప రాజువారి సిబ్బంది తో కలిసి ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్వాధీన పరచుకొని సీజ్ చేయడం జరిగినది. మూడు ట్రాక్టర్లను తదుపరి చర్యల నిమిత్తం రెవెన్యూ అధికారులకు అప్పగించడమైనది. ప్రభుత్వ నూతన ఉచిత ఇసుక విధానమునకు ఆటంకముగా ఎవరైనా సంబంధిత అధికారుల నుండి పర్మిషన్/నమోదు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసినయెడల అట్టివారిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడును మరియు అలవాటుపడిన నేరస్తులపై సీట్ ఓపెన్ చేయబడును అని తెలపడమైనది

# ప్రస్తుత రాజకీయాల ప్రక్షాళన నే కామ్రేడ్ ఓంకార్ కి నివాళి



## బిఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం/అక్టోబర్ 28(జనం రిపోర్టర్): కుల మత ప్రాంతీయ తత్వాలతో ప్రజాలను మభ్య పెడుతున్న ప్రస్తుత రాజకీయాలను ప్రక్షాళన చేయడమే కామ్రేడ్ ఓంకార్ కి నివాళి అని బిఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్ అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ శాసనసభ్యులు,అమరజీవి కామ్రేడ్ మద్ధికాయల ఓంకార్, 16 వర్ధంతి సందర్భంగా ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై అక్టోబర్ 17 నుండి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా బాగ్ లింగంపల్లిలోని ఓంకార్ భవన్ బి.యన్ హాల్ లో యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. దీర్ఘకాలం దేశాన్ని పాలించిన దోపిడి వర్గ,మతోన్మాద,అవినీతి అవకాశవాద పార్టీలు రాజకీయాలను దిగజార్చినాయి అని ఆరోపించారు. ప్రజల ఓట్లతో గెలిచి చట్ట సభలను శాసించిన పార్టీలు ప్రజలకు అనుకూలమైన పాలన పాలన చేయకుండా దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి పరచకుండా రాజకీయాలను కలుషితం చేస్తూ రాజకీయాలు అంటే ప్రజలు అసహ్యించుకునే పరిస్థితికి దిగజార్చారని తెలియజేశారు. ఇన్ని సంవత్సరాలలో ఇంకా కుల మత ప్రాంతీయ తత్వాలు బలపడే విధంగా రాజకీయాలు కొనసాగుతున్నాయని అన్నారు. రాజకీయ విలువలకు నిలువెత్తు నిదర్శనం కామ్రేడ్ ఓంకార్ ని గుర్తు చేశారు. వర్గ నిర్మూలన కోసం కమ్యూనిస్టు లేకం కావాలని బహుజనులకు రాజ్యాధికారం కోసం సామాజిక శక్తులు ఏకం కావాలని ఆశించిన ఏకైక వ్యక్తి కామ్రేడ్ ఓంకార్ అని తెలిపారు. కలుషితమైన ప్రస్తుత రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన ఏసి వర్గ కుల తత్వాలను నిర్మూలించడం తక్షణ రాజకీయ కర్తవ్యంగా భావించడమే ఓంకార్,కి నిజమైన నివాళి అని ముగించారు.

మార్క్సిజం,అంబేద్కర్ ఆలోచన విధానంతోనే నేటి భారత సమాజాన్ని మార్చగలం.

## యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి.

తరతరాలుగా దోపిడి పెట్టుబడిదారీ వర్గాల ఆర్థిక విధానాలతో శ్రామిక వర్గ ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందలేదని, బ్రాహ్మణిజ మను స్మృతితో నిచ్చెన మెట్ల వ్యవస్థ బలపడి కుల కుంపటిలో కూరుకుపోయిన బహుజన ప్రజానీకం ఇప్పటికీ ఆత్మగౌరవాన్ని కోల్పోయి అఘాయిత్యాలు, అంటరానితనాన్ని ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రస్తుతం శ్రమ ఏ రూపంలో ఏ స్థాయిలో ఉన్న ఆ స్థాయిలో ఫలితం అందనిదే శ్రామిక వర్గం బలపడదని, కుల మత తారతమ్యాలు అంటరాని తత్వం బలపడుతున్న దానికి ఎదుటి పోరాడినది నిర్మూలించబడదని అన్నారు. ప్రజలందరూ కామ్రేడ్ ఓంకార్, ఆశించిన స్ఫూర్తిగా కుల మత ప్రాంతీయ తత్వాలు లేని కల్మషం లేని రాజకీయాలతో వ్యవస్థ ఉండాలని సమానత్వ భావజాలం ప్రజలలో సాధించినప్పుడే సమాజం మార్పు చెందినట్టు అవుతుందని అన్నారు. ఆ దిశగా వర్గ సామాజిక పోరాటాలు బలోపేతం చేయడమే యంసిపిఐ(యు) కర్తవ్యం గా భావించి కామ్రేడ్ ఓంకార్ 16వ వర్ధంతిని రాష్ట్రవ్యాప్తంగా జరుపుతూ రాజకీయాలలో విలువలను పెంపొందిస్తూ వర్గ కుల రైతు సమాజం కోసం మరిన్ని ఉద్యమాలను బలోపేతం చేస్తా మని ప్రజలు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. యంసిపిఐ(యు)గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి మైదంశెట్టి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు మారోజు సునీల్ కుమార్,యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్,నాయకులు వి తుకారం నాయక్, తాండ్ర కళావతి, అంగడి పుష్ప, ఈ దశరథ్ నాయక్, డి మధుసూదన్, బి విమల,లక్ష్మణ్, వై రాంబాబు, టి పుష్పలత,జి శివాని, వి.అనిత,ఎన్ నాగభూషణం, డి నరసింహ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు..

# వైద్య, రక్తదాన శిబిరాలను నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల ఏఆర్ కార్యాలయంలో వైద్య, రక్తదాన శిబిరాలను నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు

### మనం దానం చేసే రక్తం మరొకరికి పునర్జన్మ నిస్తుంది

### పోలీస్ అధికారులు సిబ్బంది ఆరోగ్యం పై దృష్టి సారించాలి

### అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్



/అక్టోబర్ 28(జనం రిపోర్టర్): మనం దానం చేసే రక్తం మరొకరికి పునర్జన్మ నిస్తుందని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా అక్టోబర్ 28 సోమవారం బాపట్ల జిల్లా ఏఆర్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజల కొరకు పోలీస్ అధికారులు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినారు. దానితోపాటు "రక్తదాన" శిబిరాన్ని కూడా ఏర్పాటు చేసినారు. వీటిని అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ ప్రారంభించారు. వైద్య శిబిరంలో చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ హక్, దంత వైద్య నిపుణులు అబ్రహం బ్లేస్సి, జనరల్ మెడిసిన్ లో నిపుణులు జాన్ పాల్, హృద్రోగ చికిత్స నిపుణులు శ్రీకాంత్, కంటి వైద్య నిపుణులు వెంకట్, ఇ.ఎన్.టి నిపుణులు ఫిరోజ్ అన్వర్ తదితరులు వారి సిబ్బంది పాల్గొన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పోలీసులు, పోలీస్ కుటుంబ సభ్యులు, ప్రజలు మొత్తం సుమారు 103 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. బాపట్ల ఏరియా వైద్యశాల బ్లడ్ సెంటర్, రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. సాధారణ ప్రజలు, విద్యార్థులు, పోలీసులు కలిపి మొత్తం సుమారు 50 మంది రక్తదానం చేసినారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరాలలో సుమారు 270 పైచిలుక మంది రక్తదానం చేసినారు. అడిషనల్ ఎస్పీ స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకొని, రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని, యువకులను, ప్రజలను అభినందించి వారికి పండ్లు, జ్యూస్ అందించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా ఏఆర్ కార్యాలయ ఆవరణలో "వైద్య శిబిరం" "రక్తదాన" శిబిరంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై దృష్టి సారించాలన్నారు. బాపట్ల జిల్లాలో విధులు నిర్వహించే పోలీసులు వారి కుటుంబ సభ్యులు, జిల్లా ప్రజల కొరకు నిపుణులైన వైద్యులతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇతర ఉద్యోగాలతో పోలిస్తే పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకుని ఉంటుందన్నారు. ఆరోగ్యంపై దృష్టి సారించడానికి ప్రత్యేకంగా సమయం కేటాయించే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. పోలీసులు తమ ఆరోగ్యం పై దృష్టి సారించాలని సూచించారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు పోలీస్ లు చేసే కృషిని ప్రజలకు తెలిపేందుకు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈరోజు ఏఆర్ కార్యాలయంలో నిర్వహించిన వైద్య శిబిరం, రక్తదాన శిబిరంలలో పోలీసులు, ప్రజలు విశేషంగా పాల్గొన్నారన్నారు. మనదేశంలో రక్త నిల్వలో తక్కువగా ఉన్నాయి. మనం దానం చేసే ప్రతి రక్త బిందువు వేరొకరికి పునర్జన్మ నిస్తుందన్నారు. తరచు రక్తదానం చేయడం కూడా ఆరోగ్యానికి చాలా మంచిదని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరాలలో సుమారు 270 మంది రక్తదానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి చంద్ర మోహన్, ఎస్బి సిఐ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెల్ఫేయిర్ ఆర్.ఐ శ్రీనివాస రెడ్డి, బాపట్ల పట్టణ సిఐ అహ్మద్ జానీ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సమస్య నీటి సమస్య రోడ్ల సమస్య తీరేది ఎప్పుడు



బాపట్ల /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): బాపట్ల పురపాలక సంఘం నందు టీచర్స్ కాలనీ వద్ద గల ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఎన్టీఆర్ కాలనీను బాపట్ల జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం మునిసిపల్ కమిషనర్ శ్రీ. రఘునాథ రెడ్డి గృహనిర్మాణ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కాలనీవాసులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు, జిల్లా కలెక్టర్ వారు మరియు శాసన సభ్యుల వారి దృష్టికి వారి సమస్యలను తెలియజేస్తానన్నారు. విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు సరఫరా, రోడ్ల నిర్మాణం గూర్చి అధికారులతో మాట్లాడారు. లోతట్టు ప్రాంతం అయినందున త్రాగునీటి సరఫరా ట్యాంకర్ల ద్వారా ప్రతిరోజు జరిగేలా చూడాలని మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి ని ఆదేశించారు. వారి వెంట గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ జీ.వి.ఎస్.ప్రసాద్ రావు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహకాలు

రేపల్లె /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): ఇసుకపల్లి పాల ఉత్పత్తిదారులను ప్రోత్సహించేందుకు ఇసుకపల్లి పాల ఉత్పత్తిదారుల సంఘం సోమవారం ప్రోత్సకుబౌట్ మృతులను అందజేసింది ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్తి ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ ప్రోత్సాహక బహుమతులు పంపిణి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాను రాను పాల ఉత్పత్తి కరిగిపోయే పరిస్థితి ఉందని రైతులను ప్రోత్సహించేందుకు ప్రోత్సాహ బహుమతులు అందించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో పాలకేంద్రం అధ్యక్షులు స్వాతంత్ర తేజ్ కుమార్ అడిగోపుల శివశంకర్ సిబ్బంది పాల్గొన్నారు

## నిజామాబాద్ నగరంలో పట్టా పగలు కత్తిపోట్ల కలకలం....

### మూడోవటం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటన..



నిజామాబాద్ జిల్లా /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): తీసుకున్న అప్పు తిరిగి ఇవ్వమని అడిగినందుకు కక్ష కట్టిన అప్పు తీసుకున్న వ్యక్తి డబ్బులు ఇచ్చిన వ్యక్తిపై కక్ష పెంచుకొని కత్తులతో పొడిచి గాయపరిచి కలకలం సృష్టించాడు... సోమవారం నాడు మూడవ టౌన్ ప్రాంతంలో జరిగిన ఘటన ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. చెందిన భాస్కర్ విశ్వనాథ అనే వ్యక్తి వద్ద 5000 అప్పు తీసుకున్నాడు. చాలా రోజులు కావడంతో తిరిగి ఇవ్వాలని విశ్వనాథ్ భాస్కర్ ను అడిగాడు. దీంతో విశ్వనాధ్ పై కక్ష పెంచుకున్న భాస్కర్ సోమవారం నాడు విశ్వనాథ్ ను కత్తితో విచక్షణారహితంగా పొడిచి తీవ్రంగా గాయపరిచాడు. బాధితుని పోలీస్ లు ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు అని మూడవ టౌన్ ఎస్ హెచ్ ఓ మహేష్ తెలిపారు.

## బాపట్ల జిల్లా అర్చక సేవా సంఘం

### నూతన కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక....



బాపట్ల/అక్టోబర్ 28(జనం రిపోర్టర్): కర్లపాలెం మండల కేంద్రము లో పెద్దింటమ్మ దేవస్థానం లో నిర్వహించిన అర్చక సేవా సంఘ సర్వ సభ్య సమావేశం లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షులుగా నందివెలుగు శేష గిరి రావు , జిల్లా ప్రధాకార్యదర్శి గా బృందావనం గోపి చంద్ సమన్వయ కర్త గా మేడూరి శ్రీనివాసమూర్తి ఉపాధ్యక్షులుగా గూడూరి శ్రీనుబాబు కోశాధికారిగా శ్రీనివాసుల రామ భార్గవ కార్య నిర్వాహ కార్యదర్శిగా వినుకొండ సత్యంబాబు పరాశరం రమేష్ తదితరులు ఎంపిక అయ్యారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు నారాయణం వేణుగోపాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి రాష్ట్ర ఉపాధ్యక్షులు బృందావనం శ్రీనుబాబు రాష్ట్ర కార్యదర్శి పరాశరం జగన్మోహనాచార్యులు మరియు పరిమి దత్తాత్రేయ శర్మ అనంత చక్రవర్తి యోగానంద్ పవన్ కుమార్ బాలకృష్ణ కొలను మోహన్ తదితరులు పాల్గొన్నారు

## వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి

### సబ్ లీడ్ బడ్జెట్ లో 2000 కోట్లు కేటాయించాలి

### సిపిఐ నాయకులు డిమాండ్



హనుమంతునిపాడు/అక్టోబర్ 28(జనం రిపోర్టర్): ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి వరసాప్రదాయని పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ నాయకులు గుజ్జుల బాలిరెడ్డి అన్నారు. సోమవారం హనుమంతునిపాడు డిప్యూటీ తాహసిల్దార్ కిషోర్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టును 1996 వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని నేటికీ 80 శాతం వరకు ప్రాజెక్టు పనులు పూర్తి అయ్యాయని రెండవ టన్నెల్ ఐదు కిలోమీటర్ల మేర లైనింగ్ పనులు టన్నెల్ నుండి రిజర్వాయర్ వరకు నిర్మించిన కెనాల్ కు 5 కిలోమీటర్లు లైనింగ్ పనులు మరి ఇతర పూర్తికాని పనులకు సుమారు రూ 800 కోట్ల రూపాయల అవసరమవుతాయని రిజర్వాయర్ పరిధిలోని 11 ముప్పు గ్రామాల్లో ప్యాకేజీ లబ్ధిదారులు 7500 మందికి పరిష్కారం చేయడానికి రూ 1065 కోట్లు కలుపుకొని 2000 కోట్ల వరకు వెలుగొండ ప్రాజెక్ట్ కు బడ్జెట్ లో నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం నెల్లూరు కడప జిల్లాల పరిధిలోని 36 మండలాల్లో 4 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు 15 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు అందుతుందని తెలిపారు. సత్వరమే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కెనాల్స్ కు అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాచూటి రామయ్య,శాఖ సభ్యులు బ్రహ్మయ్య,సిద్దయ్య,ధనలక్ష్మి, వెంకటయ్య పాల్గొన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



# స్త్రీల ర్యాలీ




మొగల్తూరు, అక్టోబరు 28, జనం రిపోర్టర్: ప్రతీ ఒక్కరూ బైబిల్ నందు అవగాహన కలిగి ఉండాలని డి.మణికుమారీ లాజరస్ కోరారు. మొగల్తూరు 2 పేరిస్ నక్కావారిపాలెంలోని క్రీస్తు లూథరన్ దేవాలయంలో ఘనంగా స్త్రీల సోమవారం నిర్వ హించారు. ఈసందర్భంగా స్త్రీలంతా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్యారిష్ పాస్టర్ తలారీ కొండయ్య మోజెష్, మార్టిన్, తలారీ వాణి, సీఆర్ విల్లూరి లాజర్, బొడ్డుపల్లి సుబ్బారావు, కోనాల ప్రసాదరావు, దీపాటి వెంకటేష్, కొండావారిపేట, గోడావారిపేట, రాజుగారితోట, పాలకమ్మ చెరువు సంఘాలకు చెందిన స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి
## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కి జన్మదినం శుభాకాంక్షలు
## తెలిపిన చేవెళ్ళఅసెంబ్లీ ఇంచార్జీ భీమ్ భరత్..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి: చేవెళ్ల అక్టోబర్ 28( జనం రిపోర్టర్): ఉమ్మడి ఖమ్మంజిల్లా ముద్దుబిడ్డ ప్రజానాయకుడుబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాడిన పెన్నిది తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మినిస్టర్ క్వార్టర్స్ లో వారి స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేశారు .... మరియు వీరితో పాటుగా పాల్గొన్న నవాబ్ పెట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ , యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, శంకర్ పల్లీ మండలం సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి , ప్రశాంత్ రెడ్డి, ఇంద్ర రెడ్డి , శరత్ రెడ్డి , మొయినాబాద్ మండల సినీయర్ నాయకులు రాజు , దయానంద్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.....

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ని కలిసిన బొందలవాడ శివకృష్ణచౌదరి



నార్పల/అక్టోబర్ 28(జనం రిపోర్టర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్యులు కొండపల్లి శ్రీనివాస్ ని సోమవారం విజయవాడలోని ఆయన ఛాంబర్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు సాంకేతిక నిపుణుల విభాగం ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు బొందలవాడ శివకృష్ణచౌదరి



మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఆయన శింగనమల నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల నెలకొల్పడం ద్వారా యువతను పరిశ్రామికవేత్తలుగా ప్రోత్సాహించాలని. మహిళల స్వయం ఉపాధి కల్పన కోసం డ్వాక్రా సంఘాలను మరింత బలోపేతం చేయడం కోసం ప్రత్యేక ప్రణాళిక రూపకల్పణ. ప్రవాస భారతీయులు ద్వారా ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడుల పెట్టించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటి పలు అంశాలపై ఆయన మంత్రి తో చర్చించారు.

# బూత్ స్థాయిల్లో ఓటరు ముసాయిదా జాబితాలను ప్రదర్శించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 28 (జనం రిపోర్టర్): వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్ నియోజకవర్గంలోని 1133 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు ముసాయిదా జాబితాలను ప్రదర్శింప చేయాలని ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని అన్ని మండలాలతో పాటు నారాయణపేట 4 మండలాలు, మహబూబ్ నగర్ (2) మండలాలు గండిడ్, మామదాబాద్ లలోని బూత్ స్థాయి అధికారులు మంగళవారం ఓటర్ ముసాయిదా జాబితాలను కార్యాలయ నోటీస్ బోర్డులలో ప్రదర్శింపచేయాలని ఆయన తెలిపారు. జిల్లాలోని ప్రజలందరికీ జాబితాలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసినట్లయితే జాబితాలో తమ పేర్లు నమోదు కాని ఎడల 18 సంవత్సరాలు నిండిన యువత జనవరి 1, 2025 నాటికి ఓటరుగా నమోదు చేసుకునేందుకు వీలుగా ఉంటుందని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కాదు అరాచక పాలన నడుస్తోందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్..

ప్రజా పాలన అంటే స్వేచ్ఛ లేకపోవడమా.
ప్రతిపక్షం గొంతు నొక్కే కుట్రలు సాగవు
పదేళ్ల కేసీఆర్ పాలనంతా స్వర్ణయుగం
పది నెలల రేవంత్ పాలనలో 144 సెక్షన్ లతో నిర్భంధాలు. సెక్యూరిటీ విధులు నిర్వహించే పోలీసులపై ఆంక్షలా.
కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయి. భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం.




సంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం అక్టోబర్ 28,(జనం రిపోర్టర్): తెలంగాణలో అరాచక పాలన నడుస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో అశాంతి, అభద్రత నెలకొన్నదని మండిపడ్డారు. అన్యాయంగా ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే కుట్ర పూరితంగా కేసుల్లో ఇరికించేందుకు అడ్డమైన అక్రమాలన్ని చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నందున ఆయనను అడ్డుకునేందుకు కేసులతో భయపెట్టాలని చూస్తున్నట్లుగా ఆరోపించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అక్రమాలను భారాస అడ్డుకొని తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎక్కడ అక్రమ అరెస్టులు జరగలేదన్నారు. హైదరాబాద్ లో ఏనాడు 144 సెక్షన్ పెట్టలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఇప్పుడు 144 విధించారన్నారు. ఇదేనా ప్రజా పాలన అంటే..? అని ప్రశ్నించారు. ఆంక్షలతో నిర్భందించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రవీందర్ యాదవ్ అన్నారు. పోలీసులను, వారి భార్యలను రోడ్డెక్కేలా చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందని ఎద్దేవా చేశారు. సచివాలయంలో సెక్యూరిటీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని తొలగించడం అన్యాయమన్నారు. కనీసం వాట్సప్ కూడా స్వేచ్ఛగా ఉపయోగించే పరిస్థితి లేకుండా వారిపై ఆంక్షలు పెట్టడాన్ని తప్పు పట్టారు. ప్రజా పాలన అని గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీకి.. స్వేచ్ఛ లేకపోవడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ప్రతి రంగాన్ని రేవంత్ రెడ్డి దెబ్బ తీశారన్నారు. దేశంలోనే నెంబర్ 1గా ఉన్న తెలంగాణను సర్వ నాశనం చేసేలా నియంత పోకడలు అవలంభిస్తున్నారని రవీందర్ యాదవ్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ప్రజలు తిరగబడి తరిమే పరిస్థితులు కొని తెచ్చుకుంటున్నారని హెచ్చరించారు.

# సీఎం చంద్రబాబు నాయుడు ను కలిసిన పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులు



వెలేరుపాడు/అక్టోబర్ 28(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ వెలేరుపాడు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి వర్యులు సీఎం చంద్రబాబు నాయుడు ని కలిసి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఇంటి విలువలు (%హ్తీబవ్బతీవ ఖ్రీబవం%) విషయంలో జరిగిన అవకతవకలు, వైసిపి ప్రభుత్వ హయంలో నిర్వాసితులకు సమాచారం లేకుండా రహస్యంగా అవార్డు పాస్ చేసిన విషయం, అదేవిధంగా ఇంటివిలువలు సగానికి సగం తగ్గించటం వలన నిర్వాసితులు నష్టపోతున్న విషయం గురించి మరియు జగన్నాధపురంలో 140 మంది పేర్లు తొలగించబడిన విషయం గురించి మరియు ఆర్ - ఆర్ ప్యాకేజీకి అన్ని అర్హతలు ఉండి అనర్హులుగా ప్రకటించిన వారి విషయంలో కూడా న్యాయం చేయాలని సంబంధిత విషయాలు గురించి ముఖ్యమంత్రి కి వివరించిన మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ . సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నిర్వాసితుల త్యాగాలు వెలకట్టలేనివి అని ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేస్తామని ఎవరు అధైర్య పడవద్దని తెలియజేశారు. ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో నూపా శ్రీరాములు, కరుటూరి రాధాక్రిష్ణ, జాగర్లమూడి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# ఎకో పార్క్ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు తో పాల్గొన్న ఐఎన్ టియుసి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్....




రామగుండం /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): ఎకో పార్క్ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు తో పాల్గొన్న ఐఎన్ టియుసి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బొగ్గు గనుల ఉన్న ప్రదేశంలో కాలుష్యం నివారణ కోసం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఎకో పార్క్ ఇక్కడి ప్రజల కోసం ఎంతో అవసరమని , దేశంలోనే మొట్టమొదటి సారి మంత్రి శ్రీధర్ బాబు కృషి ఫలితంగా, కాంట్రాక్ట్ కార్మికులకి 5000 రూపాయలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అని అన్నారు . ప్రజా పాలన లో సింగరేణి అద్భుతంగా ఉత్పత్తి తో పాటు వారి సంక్షేమం కి పెద్ద పీట వేస్తున్నారు అని ,ఇక్కడి ఎకో పార్క్ దేశంలోనే ఆదర్శంగా నిలవాలని కోరారు. దానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పూర్తి సహకారం ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు , అధికారాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం బోర్వెల్ వేపించిన పెద్దపల్లి ఎమ్మెల్యే
## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొజ్జ శ్రీనివాస్



జూలపల్లి/అక్టోబర్ 28(జనం రిపోర్టర్): జూలపల్లి మండలంలోని, పెద్దాపూర్ గ్రామంలో రజక సంఘం మడేలయ్య గుడి వద్ద మంచినీరు అవసరం దృష్ట్యా బోరు కావాలి అని అడగగానే పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సొంత ఖర్చులతో బోర్ వెల్ వేయిస్తాను, అని చెప్పిన మాట ప్రకారం పెద్దాపూర్ కు బోర్ వెల్ ను పంపించి, జూలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొజ్జ శ్రీనివాస్ చే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో చేర్చేందుకు బోగస్ పేర్లను రద్దు చేయాలి
## వికారాబాద్ ప్రజావాణిలో కరింపూర్ గ్రామస్తులు ఫిర్యాదు



కోట్ పల్లి /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): గ్రామానికి సంబంధం లేని వారి పేర్లను ఓటరు జాబితాలో చేసేందుకు పెట్టిన అప్లికేషన్లో రద్దు చేయాలని సోమవారం వికారాబాద్ లో నిర్వహించిన ప్రజావాణిలో కరీంపూర్ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వారు ఇచ్చిన ఫిర్యాదులో.. కరీంపూర్ గ్రామంలో 650 ఓట్లు ఉండగా. కరీంపూర్ గ్రామానికి సంబంధం లేకుండా హైదరాబాద్ లో నివసిస్తున్న 80 మంది పేర్లను కరీంపూర్ ఓటరు జాబితాలో చేర్చేందుకు కొంత మంది స్వార్థపూరితంగా ప్రయత్నం చేస్తున్నారని గ్రామంలో లేని వారి పేర్లను మా గ్రామంలో చేర్పించవద్దని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో మా గ్రామంలో 150 మంది ఓట్లు బోగస్ అప్లికేషన్లను పెట్టి చేర్పిస్తే అప్పటి అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే స్పందించిన కలెక్టర్ మా గ్రామానికి వచ్చి పరిశీలించి బోగస్ వాన్ని గుర్తించి తొలగించడం జరిగింది. కొంతమంది స్వార్థానికి మా గ్రామ వాతావరణాన్ని పాడు చేయవద్దని ఫిర్యాదులో పేర్కొన్నారు మా గ్రామ జాబితాలో చేర్పిస్తే రాష్ట్ర ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేస్తామని ఫిర్యాదులో తెలిపారు.

# వికారాబాద్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో రూ. 1.14 కోట్లతో నూతనంగా నిర్మించే 24 దుకాణాల సముదాయానికి భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, గడ్డం ప్రసాద్ కుమార్..!!



/అక్టోబర్ 28(జనం రిపోర్టర్): వికారాబాద్ పట్టణం మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ చైర్మన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, కూరగాయల వ్యాపారులు, ప్రజలు. వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న కార్మికులకు యూనిఫాం దుస్తులను పంపిణీ చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ వికారాబాద్ మార్కెట్ కమిటీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇక్కడే ఖర్చు చేసుకోవచ్చని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి అనుమతులు ఇచ్చారు, కాబట్టి అవసరమైన పనులు చేసుకోవచ్చు. మార్కెట్ లో అవసరమైన ఇతర వసతులకు కూడా నిధులు మంజూరు చేయిస్తాను. గతంలో అధికారంలో ఉన్న పార్టీ పది సంవత్సరాలలో చేసిన తప్పులు, స్కాం లతోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు కేటీఆర్, హరీష్ రావులు గతంలో చేసిన తప్పులను, ఇచ్చిన జీఓ లను మర్చిపోయి ఇప్పుడు మళ్ళీ కొత్తగా మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి దెబ్బకి వాళ్లు ఏం మాట్లాడుతున్నారో వాళ్ళకే అర్థం కావడం లేదు. రేవంత్ రెడ్డి యువకుడు, కష్టపడే నాయకుడు, ఇచ్చిన హామీలను అమలు చేస్తారు, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చే వరకు విశ్రమించరు. వచ్చే అయిదేళ్ళలో వికారాబాద్ నియోజకవర్గాన్ని భారీ ఎత్తున అభివృద్ధి చేస్తాను. వుడా ఏర్పాటుతో జిల్లాలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరగబోతుంది. పట్టణాలు, గ్రామాలలో సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. వికారాబాద్ చుట్టూ రూ. 850 కోట్లతో రింగ్ రోడ్డు రాబోతుంది. పట్టణంలో ప్రజల సౌకర్యం కోసం అన్ని రకాల మౌళిక వసతులు అభివృద్ధి చేస్తాంఅన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పరిధిలోని దేవదాస్ శాఖల అధికారులు మున్సిపల్ పట్టణ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాణసంచా దుకాణాలు పరిశీలించినా ఎస్. ఐ ఎం వెంకటేశ్వర్లు



వేటపాలెం /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి బాలసంచా విక్రయ దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ ఎం. వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని చల్లారెడ్డి పాలెం పంచాయితీ శ్రీనివాస ఫైర్ దుకాణాన్ని, అక్కయ్యపాలెం పంచాయతీ అఖిల్ ఫైర్ దుకాణాన్ని నాయునిపల్లి ఖుషి క్రాకర్స్ దుకాణం లని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాల లైసెన్సులను ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. దుకాణంలో ఉన్న ఫైర్ గ్యాస్ సిలిండర్లను, వాటర్ ట్యాంక్లను, బిల్ బుక్కులు, రసీదులను పరిశీలించారు. అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తప్పనిసరి అని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబంది పాల్గొన్నారు. .

## బొమ్మనివేణి రాజు ని పరామర్శించి
# ఆర్థిక సాయం అందజేసిన సురేష్ రెడ్డి
## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి



జూలపల్లి/అక్టోబర్ 28(జనం రిపోర్టర్): జూలపల్లి మండలంలోని, పెద్దాపూర్ గ్రామానికి చెందిన బొమ్మనివేణి రాజు గత వారం రోజుల నుండి కాలెయ వ్యాదితో బాధపడుతూ కరీంనగర్ లోని ఒమేగా ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స తీసుకుంటున్న అతనిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి దవాఖానలో పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యుల ద్వారా అడిగి తెల్సుకుని,ఆ దేవుడి దయ వలన రాజు బాగుంటాడు మీరు ఆందోళన పదాల్సిన అవసరం లేదు అని వారి కుటుంబవసభ్యులకు దైర్యం నింపి ఐదువేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు

# హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం... ఏఐపికేఎస్




ఆత్మకూర్ వనపర్తి జిల్లా /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు కే రాజన్న ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎఐపికేఎస్ రాష్ట్ర పిలుపులో భాగంగా సోమవారం ఆత్మకూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఏఐపీకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రామచందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 500 పంటబోనస్, రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటల బీమా రైతు బీమా పథకాలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలను నెరవేరుస్తామన్న ముఖ్యమంత్రి మంత్రులు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదని ఆరోపించారు. వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో రైతుల ఆగ్రహానికి ఈ ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ షేక్ చాంద్ పాషా కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎస్ నాయకులు మనివర్ధన్ ఆశన్న కురుమన్న బాలస్వామి వెంకటన్న చింతలన్న మాస్ లైన్ నాయకులు వెంకట రాములు సామేలు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

రేపల్లె /అక్టోబర్ 28(జనం రిపోర్టర్): బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు రేపల్లె డిఎస్పి ఆవుల వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం రేపల్లె సబ్ డివిజన్కు సంబంధించి రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రి నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఈ రక్తదాన శిబిరంలో నిజాంపట్నం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ కే. కే తిరుపతిరావు , కానిస్టేబుల్ ఈవూరి వెంకటేశ్వరరావు మరియు హెూంగార్డ్ శివ శంకర్ మరో ఐదు మంది నిజాంపట్నం యువత నిజాంపట్నం పోలీస్ స్టేషన్ తరఫున రక్తదానం చేయడమైనది.

## జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు
# అక్రమ రవాణా పైన టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి/అక్టోబర్ 28(జనం రిపోర్టర్): జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపైన దాడులు నిర్వహించడం జరుగుతుంది. ఇటీవల జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించిన వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. జిల్లా టాస్క్ఫోర్స్ బృందం అధికారులు వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్పరిధిలోని మద్గుల్ చిటమ్ పల్లి గ్రామ శివారులో పేకాట ఆడే వారిని అదుపులోకి తీసుకొని 06 మంది సభ్యులను పట్టుకొని పేకాట లో గల ? 21,570/- రూపాయలు డబ్బులు,4 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చెయడం జరిగింది. వికారాబాద్ పిఎస్ పరిధిలోని సూర్యప్రకాష్ కాలనీలో ఆటో ట్రాలీలలో అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని రవాణా చేస్తున్న 2 వ్యక్తులను జిల్లా టాస్క్ఫోర్స్ బృందం పట్టుకొని వారి నుండి మొత్తం (7.8) క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకొని %ూణూ% బియ్యాన్ని తరలిస్తున్నా 2 ఆటోలను సీజ్ చేసి వికారాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. మరియు జిల్లా టాస్క్ఫోర్స్ బృందం యాలాల్ పోలీస్ స్టేషన్ పరిమితులలోని మార్కండేయ కాలనీలో పేకాట ఆడుతున్న వారిపైన దాడి చేసి పేకాట ఆడుతున్న 07 సభ్యులను పట్టుకోవడం జరిగింది. పేకాట ఆడుతున్న ? 16,120/- రూపాయలు,మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని యాలాల్ పీఎస్లో కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగిన, ఇసుక, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా లు కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అక్రమ రవాణాలు, అసాంఘిక కార్యకలాపాల గురించి టాస్క్ ఫోర్స్ అధికారులకు సంప్రదించడానికి జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు సెల్ నెంబర్ 8712670022 ద్వారా సంప్రదించాలని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

మంగళవారం - 29 - అక్టోబర్ - 2024

# సర్వంపల్లి ప్రాజెక్టు ను అభివృద్ధి చేయండి..!!

### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని కోరిన గొట్టిముక్కల గ్రామ యువకులు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **/అక్టోబర్ 28(జనం రిపోర్టర్):** వికారాబాద్ జిల్లా పట్టణం పరిధిలోని సర్వంపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వం పల్లి ప్రాజెక్టు లో చేప పిల్లల వితరణ కార్యక్రమం కు వచ్చిన స్పీకర్ సర్వంపల్లి ప్రాజెక్టు కు కొట్ పల్లి ప్రాజెక్టు వల్లే నిధులు ఇవ్వాలని కోరారుప్రాజెక్టు కు చేపలు పట్టే సమయంలో సరైన రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారని,మైన్ రోడ్డు నుంచి ప్రాజెక్టు వరకు సిసీ రోడ్డు వేయాలనఏళ్లుగా పెండింగ్ ఉన్న మత్స్యశాఖ భవనం ను పూర్తి చేసేలా కృషి చేయాలని కోరారు. సర్వంపల్లి ప్రాజెక్టు ను టూరిజం స్పాట్ గా ఏర్పాటు చేయాలన- చెరువు కబ్జా కాకుండా చెరువు చుట్టూ క్రాంచ్ కొట్టాలని కోరారు. చెరువు వద్ద రూం లను కట్టించాలన- చెరువు కాలువలకు మరమత్తులు చేయాలని,దానితో పాటు లీకేజ్ అవుతున్న తూమ్ లను బాగుచేయాలని కోరారు- పుటికతీత పనులు జరిపి చెరువులో నీటి స్టోరేజ్ శాతాన్ని పెంచాలన్నారు- ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు వెంకట్,పరశు రామ్,నాగేష్,అశోక్,రాజు తదితరులు ఉన్నారు.

## ఇసుక స్టాక్ పాయింట్ ను పెండ్యాల ఇసుక ర్యాంపును ఆకస్మిక తనిఖీ చేసిన ఎ.సి.పి రవి కిరణ్, సీఐ వైవి ఎల్ నాయుడు



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ/**అక్టోబర్ 28(జనం రిపోర్టర్):** ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఆదేశాల మేరకు నందిగామ మండలంలో గల కంచల ఇసుక స్టాక్ పాయింట్ ను పెండ్యాల ఇసుక ర్యాంపును ఆకస్మిక తనిఖీ చేసిన ఏసీపీ రవికిరణ్,సీఐ వైవి. ఎల్ నాయుడు. ఈ సందర్భంగా ఏసీపీ రవికిరణ్ మాట్లాడుతూ ఎవరైనా ఇసుక పాలసీకి విరుద్ధంగా అక్రమ రవాణా చేసిన అక్రమంగా ఇసుక నిల్వ ఉంచిన రాత్రిపూట ఇసుక రవాణా చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానయాక్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **/అక్టోబర్ 28(జనం రిపోర్టర్):** సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్, స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (119 )



దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, రైతు రుణ మాఫీ, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి 'రుడా' దోహదపడుతుంది బికాంగ్రెస్ నాయకుడు పీక అరుణ్ కుమార్...



రామగుండం/**అక్టోబర్ 28(జనం రిపోర్టర్):** రామగుండం:అక్టోబర్ 28. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి, ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లకు ధన్యవాదములు తెలిపారు. రామగుండం నగరపాలక సంస్థతో పాటు పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలు 198 గ్రామాలు విలీనం చేస్తూ, రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (రుడ) ఏర్పాటు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి జీవో నెంబర్ 165 జారీ అయ్యింది. 'రుడా' ఏర్పాటుతో సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పీక అరుణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు పీక అరుణ్ మాట్లాడుతూ.. రుడా ఏర్పాటు వలన ఈ ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు. పారిశ్రామికంగా మరింత అభివృద్ధి సాధించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. పట్టు వదలని విక్రమార్కుడిలా రామగుండం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పని చేస్తున్నరాని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విజ్ఞప్తిపై స్పందించి 'రుడా' ఏర్పాటుకు జీవో జారీచేసిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క కి, రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి అరుణ్ అభినందనలు తెలిపారు.

## అనాధ వృద్ధుల ఆశ్రమానికి పరుపులు వితరణ



నార్పల/**అక్టోబర్ 28(జనం రిపోర్టర్):** అనాధ వృద్ధులకు సేవలు అందిస్తున్న కురుగానిపల్లి గ్రామంలోని చెన్నకేశవ అనాధ వృద్ధుల ఆశ్రమానికి టిడిపి నేతలు మాజీ ఎంపీపీ ఆకుల అరుణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకుల ఆంజనేయులు సోమవారం రోజు పరుపులు వితరణ చేశారు. అనాధ వృద్ధులకు చెన్నకేశవ అనాధ వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులు ఎనలేని సేవలు అందిస్తున్నారని, మానవసేవే మాధవసేవ అంటూ వారి సేవలు ఎనలేనివని తెలిపారు. వృద్ధుల సౌకర్యార్థం పరుపులను వితరణ చేస్తున్నామని, భవిష్యత్తులో కూడా చేయూత అందిస్తామని ఆకుల అరుణ, ఆకుల ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, శ్రీధర్, మల్లారెడ్డి, నాగేంద్రమ్మ, మంజుల రాజు, రామాంజనేయులు, కుళ్లాయప్ప, రవి, నాగరాజు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం...

### అందరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి....

### సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త ఉండాలి...

### ఏకే 47,కార్బన్, ఎస్ఎల్ ఆర్, పిస్టల్ తో పాటు పలు ఆయుధలపై అవగాహన...





రామగుండం **/అక్టోబర్ 28(జనం రిపోర్టర్):** రామగుండం:అక్టోబర్ 28. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా,సోమవారం రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రారంభించారు.గోదావరిఖని పట్టణంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు దాదాపు 1000 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ స్వయంగా పిల్లలకు ఆయుధాల గురించి, బీడీ టీమ్ ఎక్విప్మెంట్, పోలీసు చట్టాల గురించి, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి, సైబర్ నేరాల గురించి వివరించారు. పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, ఏకే 47, ఎస్ఎల్ఆర్, కార్బన్, 9 ఎం ఎం పిస్టల్, బీడీ టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీటీమ్, భరోసా,రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, డాగ్ స్క్వాడ్స్, సైబర్ క్రైమ్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి, సంబంధిత అధికారులు, సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ..పోలీస్ అమరవీరుల త్యాగాల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్లు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగా ఈరోజు కమిషనరేట్ హెడ్ క్వార్టర్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, దీనిలో విద్యార్థిని, విద్యార్థులకు ఆయుధాలు, షీ టీమ్స్, ట్రాఫిక్, పోలీస్ విధులు, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్ సిస్టమ్, డాగ్ స్క్వాడ్, ప్రజల లక్షణా కోసం పోలీసులు చేస్తున్న విధుల గురించి అవగాహనా కల్పించడం జరిగింది. అదేవిదంగా ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలు సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో,సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి విద్యార్థినీ. విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అని అన్నారు. పోలీసు చట్టాలు ,పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి విద్యార్థినీ, విద్యార్థులకు కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్, విహెచ్ఎఫ్ సెట్ ల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా రాంగ్ రూట్లో వస్తే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి, హెల్మెట్ పెట్టుకోకపోతే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి, తదితర అంశాల గురించి విద్యార్థిని ,విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది, బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి షీ టీమ్స్ పని తీరు, ఉండే వివిధ యాప్ ల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో




అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు , ఆర్ ఏ సి పి ప్రతాప్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ అజయ్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రామ్ప్రసాద్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆర్ ఐ దామోదర్ సంపత్, మల్లేశం, ఎస్ ఐ హరి శేకర్ ఆర్ ఎస్ ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్త దానం..



చీరాల/**అక్టోబర్ 28(జనం రిపోర్టర్):** రక్తదానం మరొకరికి ప్రాణదనమని చీరాల డిఎస్పీ జగదీష్ నాయక్ అన్నారు. సోమవారం చీరాల ప్రభుత్వ వైద్యశాలలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బాపట్ల ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల డిఎస్పీ జగదీష్ నాయక్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా నేడు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని,రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. అన్నీ దానాలలో రక్తదానం గొప్పదని,రక్తం అవసరమైన వారికి రక్తం ఇచ్చి వారి ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల గ్రామీణ సి.ఐ, పి శేషగిరిరావు , చీరాల వన్ టౌన్ సి. ఐ శ్రీనివాసరావు వేటపాలెం ఎస్ ఐ ఎం. వెంకటేశ్వర్లు, చీరాల వన్ టౌన్ ఎస్. ఐ కమలాకర్ రావు చీరాల ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిని,తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి సర్కిల్ పరిధిలో ముమ్మర తనిఖీలు

### సబ్ లీడ్ ప్రతిరోజు గ్రామాలలో ప్రజలకు అవగాహనా కలిపిస్తున్న పోలీసులు

### సైబర్ నేరాలు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై పొకస్ పెట్టిన పోలీసులు



కనిగిరి **/అక్టోబర్ 28(జనం రిపోర్టర్):** కనిగిరి సర్కిల్ పరిధిలో పోలీసులు ఇటీవల ముమ్మర తనిఖీలు చేపట్టారు. కనిగిరి, హనుముంతునిపాడు, పిసిపల్లి మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పటిష్ట చర్యలు చేపడుతున్నారు. కనిగిరి ఎస్ఐ టి.శ్రీరామ్,హనుమంతుని పాడు ఎస్ఐ కే.మాధవరావు,పిసి పల్లి ఎస్ఐ జి.కోటయ్యలు వారి వారి మండలపరిధిలో గ్రామాలను సందర్శిస్తూ సైబర్ నేరాలు,హెల్మెట్ వల్ల ఉపయోగం, రోడ్డు ప్రమాదలపై ప్రజలకు అవగాహనా కలిగిస్తున్నారు. రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడమే కాకుండ వారి కదిలికలపై గట్టి నిఘాపెంచారు. ఆ సంఘిక కార్యకలాపాలు జరగకుండ కనిగిరి పట్టణంలోని లాడ్జిలలో తనిఖీలు ముమ్మరం చేశారు. అనుమానిత వ్యక్తులకు రూములు ఇవ్వొద్దని లాడ్జి నిర్వాహకులను హెచ్చరించారు.మందు త్రాగి వాహనాలు నడపటం వలన ప్రమాదాలు ఎక్కువుగ జరుగుతుండటంతో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ బ్రీతింగ్ పరీక్షలు చేపట్టి వారికి జరిమానాలు విధించడమే కాకుండ మందు త్రాగటంవలన కలినే నష్టాలను వారికీ వివరిస్తున్నారు. మొత్తం మీద కనిగిరి సిఐ షేక్ ఖాజావలి ఆధ్వర్యంలో ఆయా మండలాల ఎస్ఐలు పోలీస్ సిబ్బంది ప్రస్తుత పనితీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ప్రజావాణినికి అధికారులు డుమ్మా..ఐదు శాఖలే హాజరు...!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ **/అక్టోబర్ 28(జనం రిపోర్టర్):** అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ లేదా మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమాన్ని చేపడుతూ వస్తుంది.ముఖ్యమైన ప్రజావాణి కార్యక్రమానికి అధికారులే కరువుగా కనిపిస్తున్న పరిస్థితి.సోమవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో అనురాధ ఆధ్వర్యంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఐదంతే ఐదే శాఖల అధికారులు హాజరయ్యారు.హాజరైన శాఖలు మండల రెవిన్యూ అధికారిణి డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత,ఎంపీడీఓ అనురాధ,ఎంపివో విజయ్ కుమార్, ఉపాధి హామీ ఏపివో లక్ష్మిదేవి,వెటర్నరీ అసిస్టెంట్ అధికారిణి కనకరాణి, ప్రణాళిక శాఖ ఎంపీఎస్ఓ బాలయ్య ఐదు శాఖల అధికారులు హాజరు కావడం విశేషం.మిగతా శాఖల అధికారులు మాత్రం ప్రజావాణి కార్యక్రమమా..? అయితే మాకేంటి.? మేమెందుకు హాజరు కావాలి..? అనే



విధంగా వారు వ్యవహారిస్తున్నారని మండల ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే ప్రతి సోమవారం ప్రజావాణికి అధికారులే కరువైతే ఇక ప్రజా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని వాదనలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి.నిబంధనల ప్రకారం ప్రతి శాఖ అధికారి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యే విధంగా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## ఈఎస్ఐ సౌకర్యం పొందేందుకు గరిష్ట వేతనం పరిమితిని రూ. 35 వేలకు పెంచాలి....



రామగుండం/**అక్టోబర్ 28(జనం రిపోర్టర్):** రామగుండం:అక్టోబర్ 28.సోమవారం సిఐటియు అనుబంధ తెలంగాణ పెట్రోలియం, గ్యాస్ క్యాజువల్, కాంట్రాక్ట్ వర్కర్స్, డ్రైవర్స్ అండ్ ఆల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈఎస్ఐ కార్పొరేషన్ రామగుండం కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పెట్రోలియం రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు కంపెనీ లోని ప్రమాదకరమైన పని ప్రదేశాలలో పనిచేస్తున్నారు, అయినప్పటికీ వారికి ఈఎస్ఐ సౌకర్యం వర్తించడం లేదు. యాజమాన్యాలతో యూనియన్లు చేసుకున్న ఒప్పందాల మూలంగా కనీస వేతనాల కంటే అధికంగా వేతనాలు, అలవెన్సులు పెట్రోలియం రంగంలో పనిచేస్తున్న వీరు పొందుతున్నారు. దాని మూలంగా వీరికి ఈఎస్ఐ సౌకర్యం వర్తించడం లేదు. కావున ప్రస్తుతం ఉన్న గరిష్ట వేతన పరిమితిని 35 వేల రూపాయలకి పెంచాలని, వేతనాలను లెక్కించేటప్పుడు అదనపు అలవెన్సులు కలప కూడదని, వినతి పత్రంలో ఈఎస్ఐ యాజమాన్యాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, కోశాధికారి ఎం రామాచారి, యూనియన్ రామగుండం బ్రాంచ్ అధ్యక్షులు సంపత్, బ్రాంచి ప్రధాన కార్యదర్శి ఏ మోహన్ లు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లక్ష్మీనారాయణ గౌడ్....

### హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లక్ష్మీనారాయణ గౌడ్ నీ పరమర్శించిన సీనియర్ జర్నలిస్టు, పొలిటికల్ అనాలసిస్ట్ పాశం యాదగిరి....



రామగుండం/**అక్టోబర్ 28(జనం రిపోర్టర్):** రామగుండం:అక్టోబర్ 28. రామగుండం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్ గత నెల రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ, 3 వారాల క్రితం కరీంనగర్ లోని ప్రతిమ హాస్పిటల్లో వైద్యం నిమిత్తం వెళ్ళగా తనకి ఆపరేషన్ చేయాలని డాక్టర్లు నిర్ధారించడంతో, మెరుగైన వైద్యం కోసం గత 2 వారాల క్రితమే హైదరాబాద్ వెళ్ళినాడు. వైద్య విధానంలో భాగంగా పలు పరీక్షలు నిర్వహించిన అనంతరం తనకి వచ్చే వారంలో ఆపరేషన్ చేస్తామని వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లక్ష్మీనారాయణ గౌడ్ అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నాడని తెలుసుకున్న సీనియర్ జర్నలిస్టు, పొలిటికల్ అనాలసిస్ట్ పాశం యాదగిరి నేమ్స్ హాస్పిటల్ కి చేరుకొని లక్ష్మీనారాయణ గౌడ్ ని కలిసి, తన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. రామగుండం నియోజకవర్గం స్థాయిలో అదే రామగుండం పేరుతో ప్రెస్ క్లబ్బును ఏర్పాటు చేసి జర్నలిస్టుల పక్షాన, వారి సమస్యల కోసం నిరంతరం పాటుపడుతున్న లక్ష్మీనారాయణ గౌడ్ అనారోగ్యానికి గురి కావడం చాలా బాధాకరమని అన్నారు. తను ఆరోగ్యంగా త్వరగా కోలుకొని రామగుండంలో నెలకొన్న సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ, ప్రభుత్వం నుండి జర్నలిస్టులకు అందాల్సిన ప్రభుత్వ పథకాలను ఫలాలను అర్హులైన జర్నలిస్టులందరికీ, అందేలాగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాకుండా వచ్చే నెల నవంబర్ మూడవ వారంలో ఆయన రామగుండం రాబోతున్నానని జర్నలిస్టులకు ప్రభుత్వం తరపున అందే ప్రభుత్వ పథకాలు, ఫలాలు గూర్చి తెలుసుకోవడమే కాకుండా రామగుండం జర్నలిస్టుల బాగోగులు తెలుసుకోవడం కోసం తను రామగుండం వస్తున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు.

## వికారాబాద్ మున్సిపల్ మాస్టర్ ప్లాన్ సర్వేలో మొదటి దశ పూర్తి..!!

### సర్వే ఆఫ్ ఇండియా టీమ్, డిటిసిపి టీమ్, మున్సిపల్ సిబ్బందిని అభినందించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!"



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **/అక్టోబర్ 28(జనం రిపోర్టర్):** సర్వే ఆఫ్ ఇండియా టీమ్ ఆధ్వర్యంలో అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా గత 10 రోజులుగా డ్రోన్ కెమెరాల ద్వారా నడుస్తున్న వికారాబాద్ మున్సిపల్ మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే మొదటి దశ ఈరోజుతో పూర్తయిందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్ సర్వే ను విజయవంతంగా పూర్తి చేసిన సర్వే ఆఫ్ ఇండియా టీమ్, డిటిసిపి టీమ్ తో పాటు మున్సిపల్ సిబ్బందిని చైర్ పర్సన్ అభినందించారు. ఇట్టి సర్వే రిపోర్ట్ ను ప్రభుత్వానికి పంపించి పూర్తి మాస్టర్ ప్లాన్ తయారు చేయాల్సి ఉంటుందని చైర్ పర్సన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఈ రాకేష్ రెడ్డి, టిపిఓ వేణుగోపాల్, సర్వే ఆఫ్ ఇండియా టీమ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com